Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం, నవంబర్ 19, 2024 | సంపుటి - 20 | సంచిక 51 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు

**బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కొణతం అరెస్ట్**

**పోలీసులు తీరును ఖండించిన హరీష్ రావు**



హైదరాబాద్ : సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కొణతం దిలీప్‌ను సోమవారం సైబర్ క్రైమ్ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. 2లో


విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064


# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

## 50రోజుల్లో రుణమాఫీ చేశాం

**పదకొండేళ్లలో మహారాష్ట్రకు ఒక్క విజయగాథ లేదు**

**ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని అన్నారు**

**2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు అన్నారు**

**రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఎక్కడ?**

**రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారు**

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**

## రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసం

## ప్రధానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదు

**తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు.**



పుణే : ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధార పడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారు. అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, పేదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం.. అవసరమైతే వారి విమాన ఖర్చులు మేమే భరిస్తామన్నారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి మిగతా 2లో

# అప్పుల కోసమే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

**కెసిఆర్ బాటలోనే అప్పులు చేస్తున్న రేవంత్**

**మరోమారు మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



కేసీఆర్, రేవంత్‌రెడ్డి రాజకీయాల్లో నైతిక విలువలు వదిలేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రూ.7 లక్షల కోట్లమేర అప్పులు చేస్తే...రేవంత్ రెడ్డి ఏకంగా అప్పుల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారని మండిపడ్డారు.

హైదరాబాద్ : రాష్ట్రంలో భారాస, కాంగ్రెస్ పార్టీలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి మరోమారు విమర్శిం చారు. గతంలో భారాస ప్రభుత్వం ఎలా ఉందో.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు కూడా అలాగే ఉందన్నారు. అదే రకమైన అవినీతి, గాలి మాటలు విని ప్రజలు విసిగి పోతున్నారన్నారు. రైతు భరోసా, రుణమాఫీ లేదు. పింఛన్లు పెంచుతామన్నారు.. ఒక్క రూపాయి పెంచలేదు, కొత్త పింఛన్లు ఇవ్వలేదు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. హామీలన్నీ ఆయన గాలికొది లేశారు. పైగా మహారాష్ట్రలో నిర్వహిస్తున్న ప్రచారంలో 2లో

## మహారాష్ట్రలో ప్రియాంకాగాంధీ రోడ్‌షో



ముంబై : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆర్ఎస్ఎస్ కంచుకోట అయిన నాగపూర్‌లో ఆదివారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక భవనంపై ఉన్న బీజేపీ మద్దతుదారులు ఆ పార్టీ జెండాలను ఊపి నినాదాలు చేశారు. 2లో

## మాభూములను వదిలేయాలి

**మా భూములు ఇచ్చేది లేదు**

**ఉన్న భూమి మొత్తం తీసుకుంటానంటే ఎలా?**

**భూములు పోయాక మేం ఎలా బ్రతకాలి?**

**మా ఇంట్లోనే భయపడుతూ బతుకుతున్నాం**

**లగచర్ల బాధితుల ఆవేదన**

**జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు**



మిగతాది 2లో

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

**సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?**

**లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు**

**భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది**

**ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**



న్యూఢిల్లీ : మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి మిగతా 2లో

## సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

**సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?**

**బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్షపై 2 వారాల్లో చెప్పండి**

**రాష్ట్రపతిని కోరిన సుప్రీంకోర్టు**



న్యూఢిల్లీ : బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ముందు సమర్పించాలని రాష్ట్రపతి కార్యదర్శి సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు వారాల్లో క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించాలని రాష్ట్రపతిని సుప్రీంకోర్టు కోరింది. అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో రాజోనాకు మరణశిక్ష విధించబడింది. దీంతో నిందితుడు రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్‌ను దాఖలు చేశాడు. క్షమాభిక్ష పిటిషన్‌ను 2లో

## ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

**జనాల కంటే మీకు ఫార్మా కంపెనీలే ముఖ్యమా..?**

**పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన**

**బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నాయకులు డీజే అరుణ, ఈటల రాజేందర్**

**ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు.**



హైదరాబాద్ : లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. మిగతా 2లో

## కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

**జనవరిలో పదవుల పందేరం**

**స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి**

**కార్యకర్తలకు పిసిసి చీఫ్ మహేశ్ సూచన**



సంగారెడ్డి : కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు

# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

రుణ మాఫీ చేశాం. ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ.400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిం దన్నారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం%ెూ% 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం%ెూ%పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీ ఇచ్చారు.. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా%ెూ%అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు. మోడీకి%ెూ% పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని%ెూ% మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చా రన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రూ.12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇది ఎన్నిక కాదు.. ఇదో యుద్ధం.. గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలన్నారు.మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న అన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవి%ెూ% తెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మోడీకి కేంద్రంలో పదకొండేళ్లలో విజయ గాధ లేదు.. గుజరాత్‌లోనూ లేదు.. చరిత్రలో మహారాష్ట్ర గురించి శివాజీ.. అంబేడ్కర్ తదితరుల గొప్పతానాన్ని చదువుకున్నారని తెలిపారు.ఇప్పుడు మీరు షిండే.. అజిత్ పవార్ గురించి ఏం చెప్పాలనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ తప్పుడు ప్రచారం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ జూనియర్లు.. సీనియర్లు అని ప్రచారం చేశారన్నారు.కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లోనూ అలానే ప్రచారం చేశారని తెలిపారు. చివరకు ఏమైంది..? సంక్షోభ సమయంలోనే పార్టీలోనైనా.. దేశంలోనైనా జెండా పట్టుకునేందుకు నూతన నాయకత్వం బయటకు వస్తుందన్నారు. సంక్షోభం లేకుండా మీకు కొత్త నేత రారని తెలిపారు. మోడీ.. అంబానీ, అదానీ కోసం పని చేస్తారన్నారు. ఇప్పుడు అంబానీ కూడా లేరు.. అదానీ ఒక్కరి కోసమే పని చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదానీకి మహారాష్ట్రను పూర్తిగా దోచిపెట్టేందుకు వారు ప్రయత్నిస్తున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతాని కిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదు.. కాంగ్రెస్‌కు వేశారు. మహా రాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను ఆదరిస్తారన్నారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశా రన్నారు. అదే మేం రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. పేద మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే ఎందుకు చేస్తారని ప్రశ్నిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పేద మహిళలకు అందించే సంక్షేమం, సహాయం తిరిగి మార్కెట్‌లోకి వస్తుందని, అది ఖర్చు కాదు పెట్టుబడి అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు

అయితే గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో కొణతం దిలీప్.. ఆ పదవి నుంచి తప్పుకున్నారు. నాటి నుంచి రేవంత్ సర్కారే లక్ష్యంగా ఆయన సోషల్ మీడియాలో విమర్శలు గుప్పిస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో హైడ్రా రంగంలోకి దిగడంతోపాటు లగచర్ల ఘటనలపై దీనిని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఆ క్రమంలో చర్యలు చేపట్టింది. ఇలాంటి పోస్టులు పెట్టిన.. పెడుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సమాయత్తమైంది. ఈ నేపథ్యంలో కొణతం దిలీప్‌ను అరెస్ట్ చేసినట్లు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీలో కొణతం దిలీప్ సోషల్ మీడియా హెడ్‌గా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. మరోవైపు కొణతం దిలీప్ అరెస్ట్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. కొణతం దిలీప్ అరెస్ట్‌ను ఆయన ఖండించారు. కక్షపూరిత, ప్రతీకార చర్యలు మానుకోవాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన హితవు పలికారు. ప్రజా ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ.. అప్రజాస్వామికంగా వ్యవహరించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు కొణతం దిలీప్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్ రావు స్పందించారు.

## అప్పుల కోసమే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

తెలంగాణ సస్యశ్యామలం అయిందంటూ మాట్లాడుతున్నారు. ఇంతకంటే అబద్ధాలు ఉంటాయా? కాంగ్రెస్, భారాస తమ వైఫల్యాలు కప్పిపుచ్చు కునేందుకు ప్రయత్నిస్తున్నాయి. దేశంలో కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉండి భ్రష్టు పట్టించిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని భాజపా పోలింగ్ బూత్ కమిటీల నియామకం చేపట్టాలి. మళ్లీ మండల స్థాయి వర్క్‌షాపు లు ఉంటాయి. ఈ నెల 22న దిల్లీలో జరగనున్న పార్టీ సంస్థాగత సమావేశాల్లో మండల, జిల్లా ఎన్నికల తేదీలు వస్తాయి. తెలంగాణలో పనిచేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో గ్రహించాలన్నారు..

# మహారాష్ట్రలో ప్రియాంకాగాంధీ రోడ్‌షో

ఇది చూసి కాంగ్రెస్ మద్దతుదారులు కూడా తమ పార్టీ నినాదాలు చేశారు. కాగా, ప్రియాంక గాంధీ చిరునవ్వుతో దీనిపై స్పందించారు. బుధవారం జరగనున్న పోలింగ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మైక్ తీసుకొని వారినుద్దేశించి ఆమె మాట్లాడారు. 'బీజేపీ మిత్రులారా, మీకు ఎన్నికల శుభాకాంక్షలు. కానీ మహా వికాస్ అఘాడీ గెలుస్తుంది' అని అన్నారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ప్రియాంక గాంధీ రోడ్‌షో తర్వాత నాగ్‌పూర్ సెంట్రల్ కాంగ్రెస్ అభ్యర్థి బంటీ షెల్కే, ఆ బీజేపీ మద్దతుదారుల మధ్య వాగ్వాదం జరిగింది. అయితే ఈ విషయం బయటకు రానివ్వలేదని సమాచారం. కాగా, బీజేపీ సైద్ధాంతిక మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం నాగపూర్‌లో ఉంది. దీంతో ఈ నగరాన్ని బీజేపీ కంచు కోటగా పరిగణిస్తారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 2014 నుంచి వరుసగా నాగపూర్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అలాగే ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు స్థానాలు ప్రస్తుతం బీజేపీ చేతిలో ఉన్నాయి.

# కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

వివరించాలని సూచించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి..మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని.. చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని ఎద్దేవా చేశారు.

# పాకిస్తాన్‌లో తీవ్ర గాలి కాలుష్యం..

### పలు నగరాల్లో లాక్‌డౌన్ విధింపు

పంజాబ్ (ప్రావిన్స్, : గాలి కాలుష్యం ఢిల్లీ-ఎన్‌సిఆర్, ఉత్తర భారతదేశంలోనే కాకుండా.. పాకిస్తాన్‌లో కూడా బీభత్సం సృష్టిస్తోంది. ఈ క్రమంలో పంజాబ్ ప్రావిన్స్‌లోని రెండు నగరాలు లాహెూర్, ముల్తాన్‌లలో పూర్తి లాక్‌డౌన్ విధించారు. తీవ్ర గాలి కాలుష్యం కారణంగా దారుణమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ముల్తాన్ నగరంలో %ూు×% 2000 దాటింది. లాహెూర్‌లో %ూు×% 1100 కంటే ఎక్కువగానే కొనసాగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (%ూు×%) ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో పంజాబ్ ప్రభుత్వం లాహెూర్, ముల్తాన్‌లలో పూర్తి లాక్‌డౌన్ విధించిందని పాక్ మీడియా నివేదికలు చెబుతున్నాయి. %ూ≡% న్యూస్ రిపోర్టు ప్రకారం.. లాహెూర్ ప్రపంచంలోని రెండవ అత్యంత కాలుష్య నగరంగా ప్రకటించారు. పంజాబ్ సీనియర్ ప్రావిన్షియల్ మంత్రి మరియం ఔరంగజేబ్ మాట్లాడుతూ.. పొగమంచు, కాలుష్యం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాల గురించి వివరించారు. దీనివల్ల ప్రజారోగ్య సంక్షోభం ఏర్పడిందని.. ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ఇప్పటి పరిస్థితులను కోవిడ్ సమయంలో అనుభవించిన ప్రమాదాలతో పోల్చాడు. మరోవైపు.. పెరుగుతున్న కాలుష్యం దృష్ట్యా.. పంజాబ్ ప్రభుత్వం నవంబర్ 24 వరకు హయ్యర్ సెకండరీ స్థాయి వరకు పాఠశాలలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది.ఇదిలా ఉంటే.. పంజాబ్ ప్రావిన్స్‌లో కేవలం ఒక వారంలోనే 600,000 మందికి పైగా ప్రజలు కాలుష్య సంబంధిత వ్యాధుల బారిన పడ్డారు. గత వారంలో 65,000 మందికి పైగా ప్రజలు ఆసుపత్రి పాలయ్యారు. ఈ దృష్ట్యా, ప్రాంతీయ ప్రభుత్వం పారామెడికల్ సిబ్బంది సెలవులను రద్దు చేసింది. %ూౖణ% సమయాన్ని రాత్రి 8 గంటల వరకు పొడిగించింది.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకులమంటున్న రాహుల్ సీఎం నియోజకవర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నారు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడుతున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు. సీఎం నియోజకవర్గంలో తొమ్మిది నెలలుగా గొడవలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎకరానికి రూ.60-రూ.70లక్షల విలువైన భూమికి రూ.10లక్షలు ఇస్తామంటున్నారని.. లగచర్ల అర్ధరాత్రి మహిళలనీ చూడకుండా దాడులు చేశారన్నారన్నారు. గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారని.. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ కొడంగల్ దమనకాండపై ఎందుకు మాట్లాడరు ? మండిపడ్డారు. రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ సైతం స్పందించాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో ఈ విషయం లేవనెత్తుతాం.. పార్లమెంట్‌లోనూ ఈ విషయం మాట్లాడాలని కోరుతామన్నారు. లగచర్ల బాధితుల తరఫున ఢిల్లీకి బీఆర్ఎస్ శ్రేణులందరికీ ధన్యవాదులు చెబుతున్నానన్నారు. న్యాల్‌కల్‌తో పాటు పలుచోట్ల భూముల విషయంలో ప్రజలు నిరసనలు తెలుపుతున్నారని.. కందుకూరు, యాచారంలో పర్యటించి రైతుల్లో కాంగ్రెస్ నేతల్లో విషం నింపారన్నారు. అదే 14వేల ఎకరాల్లో ఫోర్త్‌సిటీ, ఫార్మా విలేజీలను ఏర్పాటు చేస్తున్నారని, భూములు ఇవ్వకపోతే తొక్కుతామని సీఎం సోదరుడు అంటున్నాడని మండిపడ్డారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇంత ఆందోళన జరిగితే రేవంత్ మహారాష్ట్రలో ప్రచారం చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపుతున్నందుకు రేవంత్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశం మాకు లేదన్నారు.

## ఫార్మా కంపెనీలపై సీఎంకు ఎందుకంత ప్రేమ

సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

# సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

పరిష్కరించడంలో జాప్యం కారణంగా.. శిక్షను తగ్గించి, విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాజోనా సుప్రీంకోర్టులో దరఖాస్తు



చేశారు. నిర్ణీత గడువులోగా క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించకపోతే ఉపశమనం కోసం పిటిషనర్ అభ్యర్థనను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను డిసెంబరు 3వ తేదీకి వాయిదా వేసింది.పంజాబ్ సచివాలయం.. ఉదయం 12 గంటలు.. కారులో కూర్చున్న ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్.. ఎవరితోనే మాట్లాడుతున్నాడు. సరిగ్గా ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ మానవ బాంబు తనను తాను పేల్చుకున్నాడు. ఈ సంఘటనలో సీఎం బియాంత్ సింగ్ అక్కడికక్కడే విగతజీవిగా మారగా.. మొత్తం 16 మంది కూడా చనిపోయారు. ఈ హత్యాకాండకు పాల్పడిన ఇద్దరికి ఉరిశిక్ష, మరో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష తీర్పును కోర్టు ప్రకటించింది. ఈ ఘటన సరిగ్గా ఇదే రోజున 1995 లో జరిగింది. భారతదేశానికి స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పంజాబ్‌లో అల్లర్లు, ఆందోళనలు సర్వసాధారణంగా మారాయి. ఎప్పుడు ఏదో ఒక చోట హింస జరిగేది. ఆందోళనలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కేంద్రం చాలా సార్లు అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది. 1987 లో కూడా కేంద్రం రాష్ట్రపతి పాలనకు ఆదేశించింది. నాలుగేండ్ల తర్వాత అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు జరుపగా, కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా బియాంత్ సింగ్ నియమితులయ్యారు. వేర్పాటువాదంతో హింసకు పాల్పడుతున్న ఖలిస్తానీ తీవ్రవాదుల సమస్య బియాంత్ సింగ్ ముందు పెద్ద సవాల్‌గా నిలిచింది. సచివాలయం వద్ద కారులో కూర్చుండి అధికారులతో మాట్లాడుతుండగా బెల్ట్ బాంబు రూపంలో మృత్యువు ఎదురుగా వచ్చింది. భద్రతా అధికారులు పక్కకు తప్పించేంతలో ఒక్కసారిగా విస్ఫోటనం జరిగి.. బియాంత్‌సింగ్‌తో పాటు ఎందరో ముక్కలుముక్కలుగా మారిపోయారు. ఈ దాడికి ప్రధాన కారకులైన జగతార సింగ్, బల్వంత్ సింగ్ రాజోనాలకు పంజాబ్ కోర్టు ఉరిశిక్ష విధించింది. మరో ముగ్గురికి జీవిత ఖైదు విధించింది. అయితే, తర్వాత జగతార సింగ్ హైకోర్టును ఆశ్రయించగా.. జగతారకు కింది కోర్టు విధించిన శిక్షను జీవిత ఖైదుగా పంజాబ్ హైకోర్టు మారుస్తూ తీర్పునిచ్చింది. కానీ, బల్వంత్ సింగ్ శిక్షను హైకోర్టు సమర్థించింది. కాగా, 2019 లో గురుపూరబ్ సందర్భంగా బల్వంత్‌సింగ్ శిక్షను జీవిత ఖైదుగా కేంద్ర హెూం శాఖ మార్చింది.

# మా భూములను వదిలేయాలి

న్యూఢిల్లీ : తమ భూములను వదిలేయాలని సీఎం రేవంత్ రెడ్డిని లగచర్ల ఫార్మా కంపెనీ బాధితులు విజ్ఞప్తి చేశారు. ఉన్న భూమి మొత్తం తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు.ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని.. పోలీసులు ఎప్పుడు వచ్చి ఏం చేస్తారోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మా భూములు ఇచ్చేది లేదంటూ గత 9 నెలలుగా చాలా ధర్నాలు చేస్తున్నామి లగచర్ల బాధితులు తెలిపారు. మేము ధర్నాలు చేసినప్పుడు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, కలెక్టర్ సహా ఏ అధికారి రాలేదు.. కానీ మొన్న మాత్రం కలెక్టర్ సాధారణ దుస్తుల్లో పోలీసు సెక్యూరిటీ లేకుండా వచ్చారని పేర్కొన్నారు. దీంతో కొంతమంది పిల్లలు తెలియకుండా దాడి చేశారని చెప్పారు. ఆ దాడిని సాకుగా చూపి అర్ధరాత్రి500 మంది పోలీసులు వచ్చి, కరెంట్ బంద్ చేసి తమపై దౌర్జన్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కుతిక పిసికి, కళ్లకు బట్టలు కట్టి, ఇష్టానుసారం బూతులు తిడుతూ కొట్టారని కన్నీళ్లు పెట్టుకున్నారు. మగవాళ్లందరనీ అరెస్ట్ చేశారని.. మిగిలిన మగవాళు ఊరు వదిలి పారిపోయారని తెలిపారు.మా భూములు ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వమని లగచర్ల బాధితులు స్పష్టం చేశారు. తమ భూములను వదిలేయాలని.. తమ వారిని వదిలేయాలని కోరారు. తమకు ఉన్న మొత్తం భూమిని తీసుకుంటా అంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. ఎప్పుడు పోలీసులు వచ్చి ఏం చేస్తారోనని.. ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోందని చెప్పారు. తమ ఇంట్లో ఉన్న మగవాళ్లందరినీ తీసుకెళ్లారని%ెూ% ఎనిమిది రోజులుగా తమ పిల్లలు ఎక్కడున్నారో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మేము చాలా బాగా బతికామని.. గత 9 నెలలుగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. తమమా ప్రాణాలు పోయినా సరే ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్తే తమను బెదిరించి పంపించారని చెప్పారు.

# జూనియర్ విద్యార్థిని ర్యాగింగ్ చేసిన సీనియర్లు

### మూడుగంటలపాటు నిలబెట్టిన వైనం..

గాంధీనగర్ : గుజరాత్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సీనియర్ల ర్యాగింగ్‌కు ఓ వైద్య విద్యార్థి బలయ్యాడు. పటాన్‌లోని ధర్‌పూర్‌లో గల జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అనిల్ మథానియా అనే విద్యార్థి జీఎమ్ఈఆర్ఎస్ మెడికల్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే, శనివారం రాత్రి ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో సీరియర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. ర్యాగింగ్‌లో భాగంగా అనిల్‌ను సీనియర్లు దాదాపు మూడు గంటల పాటు నిలబెట్టారు. దీంతో అనిల్ ఒక్కసారిగా అపస్మారకస్థితిలోకి చేరుకుని కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు వెంటనే అతిన్ని ఆసుపత్రికి తరలించినా ఫలితం లేదు. చికిత్స పొందుతూ అనిల్ ప్రాణాలు కోల్పోయాడు. ఘటన అనంతరం సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ వల్లే అనిల్ మరణించాడంటూ అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్ విద్యార్థులపై మేనేజ్‌మెంట్ కఠిన చర్యలకు ఉపక్రమించింది. సదరు విద్యార్థులను హాస్టల్, కళాశాల నుంచి సస్పెండ్ చేసినట్లు మెడికల్ వైద్య కళాశాల అధికారులు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై ఈ చర్యలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

హైదరాబాద్ : టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్-3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.

# హామీ ఇచ్చాం అమలు చేస్తున్నాం

## - సన్న వడ్లు క్వింటాలుకు రూ.500 బోనస్ - నేరుగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు
## - కటింగ్ లేకుండా కొనుగోలు చేసి ప్రతి గింజకు మద్దతు ధర చెల్లిస్తాం
## - స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సన్న వడ్లు సాగు చేసుకున్న రైతులకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానకాల పంటకు రైతులకు క్వింటాలకు 500 బోనస్ రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టు కుందన్నారు. పెద్దపల్లి మండలం, రాంపెల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్ ను సోమవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు మాట్లాడుతూ రైతుల ఖాతాలో బోనస్ పడుతున్న కూడా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడడం ప్రారంభమైందని రైతులెవరు అధైర్య పడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందన్నారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అలాగే ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తనదని అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. నాణ్యమైన నిర్ణీత మ్యాచరు 17 తో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు తీసికొని వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఏలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామిడి నర్సింహా రెడ్డి, సంపత్ రావు, మాజీ సర్పంచ్ కనపర్తి ప్రభాకర్ రావు, గన్నమానేని తిరుపతి రావు మరియు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు మరియు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

## - వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కోచైర్మెన్ కనకరాజ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1న మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించ తలపెట్టిన మాలల సింహ గర్జనకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో చైర్మెన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి నల్లాల కనకరాజ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు చేసుకునేలా రాష్ట్రాలకు అవకాశం ఇవ్వడంతో వర్గీకరణను వ్యతిరేకిస్తూ తెలంగాణ లోని మాల ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ వర్గాల వారంతా ఒకే కూటమిగా ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు ఉద్యమ కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లా సమావేశాలు నిర్వహించి మాలలను సమాయత్తం చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సింహ గర్జనకు ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, ఇంజనీర్లు, వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, డాక్టర్‌లు, కార్మికులు, కర్షకులు, మహిళలు ఖదం తొక్కి సభ విజయవంతం పాలుపంచుకోవాలని కోరారు. అనంతరం సదస్సు పోస్టర్లు ఆవిష్కరించారు. మాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బద్దం. డానియల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు కోదాటి రాజ కొమురయ్య, మండిగ రాజనర్సు, బొల్లం లక్ష్మణ్, కొండి సంజీవ్, రమేష్, మహేందర్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల





**ధర్మారం, నవంబర్ .18 (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి నియోజకవర్గ ధర్మారం మండలంలో సోమవారం రోజున మాజీ మంత్రి కొప్పుల పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. చామన పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగాధర గంగయ్య ఇటీవలే బ్రేన్ స్ట్రోక్ తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మరియు పత్తిపాక గ్రామానికి చెందిన ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గూడూరు లక్ష్మణ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి వెంట ప్యాక్స్ చైర్మన్లు, బలరాం రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు రాచూరి శ్రీధర్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పుస్కూరి జితెంధర్ రావు, మాజీ ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షులు మిట్ట తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవి నళినికాంత్, దేవి వంశీ, ఆవుల వేణు, ఆవుల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు..

# క్రికెట్ మైదానం కోసం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ముస్తాక్ అలీ

**కరీంనగర్ టౌన్,నవంబర్18(ది క్రైమ్ న్యూస్):** స్థానిక యువత, పట్టభద్రుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు స్వతంత్ర ఎమ్ఎల్‌సి అభ్యర్థి ముస్తాక్ అలీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించబడింది. క్రికెట్ మైదానం నిర్మాణానికి తక్షణ భూఅంశాన్ని కేటాయించాల్సిన అవసరాన్ని ఉంది అన్నారు, జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా వినతిపత్రం అందజేసిన ముస్తాక్ అలీ, క్రీడలు సమాజానికి, ముఖ్యంగా యువ పట్టభద్రులు, క్రీడాకారుల కోసం కలిగించే మార్పు శక్తిని ప్రస్తావించారు.పెద్ద సంఖ్యలో వచ్చిన మద్దతుదారుల సమక్షంలో మాదకద్రవ్యాలకు చెక్ పెట్టండి, ఆరోగ్యానికి ఓకే చెప్పండి యువతకు మద్దతు ఇవ్వండి వంటి శక్తివంతమైన నినాదాలు ప్రతిధ్వనించాయి. యువతను దుష్ప్రభావాల నుండిదూరంగా ఉంచేందుకు నిర్మాణాత్మక ఆకర్షణీయమైన కార్యకలాపాలను అందించడం ఎంతగానో అవసరమని ఈ నినాదాలు గుర్తుచేశాయి. ధర్నాలో పాల్గొన్న కమ్యూనిటీ నాయకులు, స్థానిక యువత తమ మద్దతు వ్యక్తం చేసి, క్రికెట్ మైదానం క్రీడా ప్రతిభను పెంపొందించడమే కాకుండా, ప్రాంతానికి గర్వంతో కూడిన ప్రేరణకరమైన కాంతివంతమైన చిహ్నంగా నిలుస్తుందని అన్నారు.






# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

## - రెండవ రోజు 4514 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు
## - పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 8 వేల 947 మంది అభ్యర్థులకు 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆదివారం ఉదయం జరిగిన మొదటి పేపర్ పరీక్షకు 4557 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4390 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 4440 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4507 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, సోమవారం ఉదయం మూడో పేపరు పరీక్షకు 4514 మంది అభ్యర్థులు హాజరు కాగా, 4433 మంది అభ్యర్థులు గైరహాజరయ్యారని ,జిల్లాలో గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ యూ-14 విభాగాలలో పథకాలు గెలుచుకున్న విద్యార్థినులు




**కరీంనగర్ టౌన్, నవంబర్18(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఖమ్మం జిల్లాలో నిర్వహించిన తెలంగాణ స్కూల్ గేమ్స్ లో అండర్-14 అథ్లెటిక్ 200 మీటర్లు, 600 మీటర్లు, 80మీటర్లు విభాగాలలో కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు సమీరా బేగం, ఆస్మీన్ బేగం లు ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలబడి గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ ను సాధించారని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థినులను పాఠశాలలో ఘనంగా అభినందించారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ల వల్ల విద్యార్థులందరికీ ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుంది అని అదేవిధంగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లలో రాణిస్తే మంచి మంచి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయని, కాబట్టి విద్యార్థులందరూ చదువులకు ఎంత ప్రాముఖ్యత ఇస్తారో అలాగే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో కూడా అంతే ప్రాముఖ్యత ఇవ్వాలని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ విద్యార్థులందరికీ సూచించారు.

# మానవత్వం చాటిన కుటుంబం

## - అభినందించిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్



**సుల్తానాబాద్, నవంబర్ 18( ది క్రైమ్ న్యూస్):** పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి హంగు ఆర్ బాటల జోలికి వెళ్లకుండా నలుగురికి మంచి చేయాలని ఆలోచనతో అడేపు సదానందం శీతాకాలంలో రోడ్డుపై చలితో వణుకుతున్న అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన ఆడెపు మనోజ్ పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి ఆడెపు సదానందం వారి మిత్రులతో కలిసి యువసంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పట్టణంలో యాచకులు, అనాథలను గుర్తించి వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు హంగు ఆర్భాటాల జోలికి వెళ్లకుండా అనాథలు యాచకులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై నేడు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందని సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, గాంధీనగర్ నాయకులు మేడి శ్రీనివాస్ గౌడ్, తుమ్మ శ్రీకాంత్. వెంగళ శ్రీనివాస్ నేత. ఎనగంటి నరేష్ తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## జనాభా పెరుగుదలతో
# వనరుల కొరత !

జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్దుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్దిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

# వాహన వినియోగదారులకు శుభవార్త



### ఇవి వాహనాలతో తగ్గనున్న భారం
### ఎలక్ట్రిక్ వాహనాలతో పెరగనున్న మైలేజీ

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకనిర్ణయం తీసుకుంది. ఇవి వాహనాలను ప్రోత్సహించడం ..తద్వారా కాలుష్యానికి కళ్లెం వేయడం వంటి బృహత్తర నిర్ణయం ప్రకటించింది. దీంతో వాహన కొనుగోలుదారుకలు కూడా భారీ ఊరట దక్కనుంది. అలాగే కాలుష్యం కూడా తగ్గనుంది. ఢిల్లీలోఅనుసరిస్తున్న ఈ విధానంతో మనకు మేలు జరుగనుంది. ఎలక్ట్రిక్ వెహికిల్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ 2020-2030 పేరుతో కాలుష్య నియంత్రణ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ప్రమాదాల నివారణ, కాలుష్య నియంత్రణకు ఈ విధానం తెచ్చింది. జీవో నెంబర్ 41 ద్వారా తీసుకొచ్చే ఈ విధానం 2026 వరకు అమల్లో ఉంటుంది. తెలంగాణను కాలుష్యరహితంగా మార్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి భారీగా రాయితీలు ఇస్తోంది. తెలంగాణలో విద్యుత్‌తో నడిచే టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్పోర్ట్, బస్సులకు వంద శాతం పన్ను రాయితీ ఇవ్వనున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రద్దుచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం కూడా విద్యుత్ వాహనాలను రోడ్లపైకి భారీగా తీసుకురానుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో దాదాపు 3 వేలకుపైగా ఈవీలను ప్రవేశపెట్టనుంది. ఎలక్ట్రిక్ వెహికల్స్ ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా వినియోగదారుల డబ్బులు కూడా ఆదా అవుతాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కొత్తగా తీసుకొచ్చిన ఈ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 31 డిసెంబర్ 2026 వరకు అమలులో ఉంటుంది. రాష్ట్రంలో 15 సంవత్సరాల దాటిన వాహనాలు స్క్రాప్ చేయాలని చెప్పామని అందుకు తగ్గట్టుగానే జిల్లాల్లో ఆటోమాటిక్ టెస్టింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలం చెల్లిన వాహనాలతో కాలుష్య మాత్రమే కాకుండా ప్రమాదాలు పెరిగి పోతున్నాయి. ఇలాంటివి తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 12 లక్షలు ఉన్నట్టు గుర్తించారు. ఇందులో 75 శాతం టూ వీలర్స్ ఉన్నాయని తెలిపారు. వాటిని కచ్చితంగా స్క్రీప్ చేయాల్సిందేనన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీతో అనేక ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. గతంలో ఉన్న నియంత్రణలు ఎత్తేయడంతో ప్రజలు కూడా ఈవీలను కొనేందుకు ముందుకు వస్తారని భావిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, రోడ్డు టాక్స్, రెట్రో ఫిట్మెంట్ ఇన్సెంటివ్‌లు కూడా ఇవ్వబోతోంది. టూ వీలర్లు నుంచి 4 వీలర్లు, కమర్శియల్ వెహికల్స్, టాక్సీలు, టూరిస్టు క్యాబ్‌లు, సొంత కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, బస్సులు వంటి దాదాపు పది రకాల వాహనాలకు 100శాతం రోడ్ టాక్స్, రిజిస్ట్రేన్ ఫీజు, లైఫ్ ట్యాక్స్ పూర్తిగా మినహాయింపు ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం రూ. 469కోట్ల వరకు వినియోగదారులకు పన్ను మినహాయింపులు లభించింది. ఇందులో అందులో రూ.300 కోట్లు ఈవీలదే. దీన్ని మరింతగా ప్రోత్సహించేందుకు పది రకాల వాహనాలకు పన్ను రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో పెరిగిన ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు అనుగుణంగానే ఛార్జింగ్ పాయింట్స్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. వాహన సారథిలో తెలంగాణ చేరుతుందన్నారు. వాహనదారులు పొల్యూషన్ టెస్ట్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్న ఆయన... లైసెన్స్ రోడ్ సేఫ్టీపై ఇచ్చే ముందే అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

# డిఎస్సీ నిరుద్యోగులకు మరింత ఎదురుచూపు

### వర్గీకరణ తీర్పు అమలు చేసే పనిలో ప్రభుత్వం
### వర్గీకరణ తేలాకే నోటిఫికేషన్ ఇచ్చే ఛాన్స్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు మరింత ఎదురుచూపు తప్పేలా లేదు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో తో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నోటిఫికేషన్ నుంచే వర్గీకరణ తీర్పు అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ÷ల్‌పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్‌ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభిం చాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే పక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. విలైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని మంత్రి లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వడం అన్నది హక్కు అన్నారు. దీనిని ఇప్పుడు ఏవేవో కారణాలు చూపి ఆపడం సరికాదన్నారు. గత జగన్ ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్‌ను అంగీకరించ బోమని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్‌సి కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఖాళీలను గుర్తించి అన్నీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న ఏకపక్ష ధోరణిని విడనాడాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోలీసులు, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 60 నుండి 62 సంవత్సరాల కాల పరిమితి పెంపును ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, గ్రంథాలయ శాఖ ఉద్యోగులు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని కోరారు.

# సొంత నియోజకవర్గంలోనే భూములు లాక్కున్నాడంటే

**సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది**


**రైతుల జీవనాధారాన్ని గుంజుకుంటే ఏలా బతుకుతారు?**

**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**

హైదరాబాద్ : సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబూతునే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. మళ్లీ ఏం చేస్తారోనని ఇప్పటికీ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధర్మ పోరాటానికి అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారని సత్యవతి రాథోడ్ తెలిపారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడని మండిపడ్డారు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చామని తెలిపారు. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించామని స్పష్టం చేశారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తామని వెల్లడించారు. న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు.. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాని తెలిపారు. కలగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని మాలోతు కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు.

# లోక కళ్యాణం కోసం రుషుల కృషి !

తిరుమల : పూర్వకాలంలో మహర్షులు నిరంతరం హోమాలను నిర్వహించు కునేవారు. హోమాలు,జపతపాలువారిజీవనంలో నిత్యకృత్యాలు. ఇవన్నీ కూడా లోక కళ్యాణం కోసమే. మహర్షులు ఈ హోమాలను తమ కోరికలను తీర్చుకోవడం కోసం కాకుండా, ప్రజల క్షేమం గురించి ఉద్దేశించి చేసినవే! అంటే లోక కళ్యాణం కోసం అన్నమాట!హోమాలు చాలావరకు మనలో వున్న లోపాలను సవరించడానికి, దోషాలనుండి తప్పించుకోవడానికి చేస్తారు. ఏ ఒక్క గ్రహానికి సంబంధించిన శక్తి భూమిమీద తక్కువగా వున్నా.. అసమతుల్యతలు ఏర్పడుతాయి. అందుకే ఆయా గ్రహానికి సంబంధించిన మూలికలు, ధన్యాలు, ఇతర వస్తువులతో హోమాలు చేస్తారు. హోమాలు చేయడానికి ముఖ్య ఉద్దేశం గ్రహాలను సవరించడానికే. ఈ హోమానికి సంబంధించి జ్యోతిషవేత్తలు మానవాళికి కొన్ని సూచనలు అందిస్తున్నారు. అవేమిటంటే.. ఎవరైనా ఒక వ్యక్తిపై నవగ్రహాలలో ఏదో ఒక గ్రహ ప్రభావం తక్కువగా వుంటే.. దానికి సంబంధించిన విషయాలలోను, రంగాలలోను, కార్యకలాపాలలోను వ్యతిరేక ఫలితాలు వస్తాయి. అటువంటి సమయాలలో వారి ఇళ్లలో ఈ హోమాలను నిర్వహించుకునే చక్కటి ఫలితాలు అందుతాయి. ఈ హోమాలలో ఒక్కొక్క గ్రహానికి సంబంధించి రకరకాల మూలికలను ఉపయోగిస్తారు. శనిగ్రహం కోసం శమీ వృక్ష సమిధును, రాహువు కోసం గరిక, సూర్యానుగ్రమం కోసం అర్క సమిధి, కేతు గ్రహ ఉపశాంతి దర్భను ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం మనం గ్రహిస్తే.. అర్క సమిధి, కుష్టు వ్యాధిని నయం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అలాగే చందగ్రహ శాంతి కోసం ఉపయోగించే మోదుగ కూడా వైద్యపరంగా జీర్ణవ్యవస్థను అద్భుతంగా పునరుజ్జీవింప చేసే శక్తి కలిగి వుంటుంది. గురుగ్రహోపశాంతికి రావి చెట్టును ఉపయోగిస్తారు. ఇది వివిధ కఫ దోషాలను రూపుమాపడంతో విశిష్టమైందని ఆయుర్వేదంలో పేర్కొనబడి వుంది. ఈ విధంగా హోమం చేయడం వల్ల ప్రత్యక్షంగా మన ఆరోగ్యానికి, పరోక్షంగా నవగ్రహాలపై ప్రభావం చూపుతుంది.



ఆధ్యాత్మికం

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

## - ప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పెద్దపల్లి మండలం పెద్ద కల్వల గ్రామానికి చెందిన అర్నకొండ నర్సయ్య తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన ఎం.శ్రీకాంత్ తన తండ్రి రామయ్య కు అనారోగ్యం ఉంటే తన ఊరిలోని డాక్టర్ కు చూపిస్తే ఇంజక్షన్ చేయడం వల్ల కాలు స్పర్ష, నడక కోల్పోయారని, కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేస్తే 26 వేల ఖర్చు జరిగిందని, ఆర్.ఎం.పి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రామగిరి మండలం, కల్వచర్ల గ్రామానికి చెందిన కుర్రొళ్ళ వాడ వీధి సభ్యులు కుర్రొళ్ళ వాడ సందులో తాత ముత్తాతల నుంచి ఉన్న దారిని సదానందం అనే వ్యక్తి మూసివేస్తూ అడ్డంగా గోడ కడుతున్నాడని, దీనివల్ల దాదాపు 15 కుటుంబాలకు దారి ఉండదని, దీనిని నివారించేలా చూడాలని కోరుతూ దాకా వస్తే చేసుకోగా రామగిరి తహసిల్దార్‌కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ పాఠశాలను సందర్శించిన డీఈవో జనార్దన్ రావు



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ను జిల్లా విద్యాశాఖాధికారి సిహెచ్ వి ఎస్ జనార్దన్ రావు ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని 6, 9 తరగతుల విద్యార్థులతో జాతీయ సాధన సర్వే 2024 సంబంధించి నిర్వహించబడిన నమూనా పరీక్షల ఫలితాలను విశ్లేషించారు. డిసెంబర్ 4, 2024 రోజున నిర్వహించబోయే పరీక్షకు 6, 9 తరగతుల విద్యార్థులందరినీ పూర్తిస్థాయిలో సన్నద్ధులను చేయాలని, అలాగే ఎస్సీఈఆర్టీ ద్వారా పంపించబడిన ప్రశ్నలను అభ్యాసం చేయించాలని, ప్రతి రోజు ఒక అభ్యసన ఫలితాన్ని విద్యార్థులకు వచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థులకు బోధించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి కె అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి మధుసూదనాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చర్లభూత్కూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...



**కరీంనగర్ టౌన్, నవంబర్18(ది క్రైమ్ న్యూస్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు దోపిడీకి గురైందనీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్ని విధాలుగా ఆదుకుంతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. చర్లభూత్కూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు జరిగే విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. గతంలో నలభై కిలోల బ్యాగుకు అదనంగా మూడు నుండి ఆరు కిలోల వరకు తప్ప తరుగు పేరు మీద రైతును దోచుకున్నారని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్ని రకాలుగా ఆదుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు. గన్ని సంచి బరువుతో కలిపి నలభై ఒక్క కిలోనే తూకం వేయాలని అందుకు మిల్లర్లు కూడా సహకరించాలని నరేందర్ రెడ్డి కోరారు. కరీంనగర్ జిల్లాలో గత ఏడాది ఈతేదీ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో 65 వేల 732 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే ఈ ఏడాది ఈరోజు వరకు 81 వేల 631 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందని ఇప్పటికే 62 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయ్యాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సన్నాలకు బోనస్ కూడా వెంటనే జమ అవుతున్నాయని ఇచ్చిన మాట మీద నిలబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి అన్నారు. రైతుల సమక్షంలో కొనుగోలు కేంద్రం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు సిఈవో మహేష్, కూర నరేష్ రెడ్డి, రంగా రెడ్డి, వీరు రాయమల్లు, నర్సింహ రెడ్డి, ఒగ్గు మల్లయ్య, కొండయ్య, కవ్వంపల్లి వెంకటేశం, ఆకుల పద్మ, తాటి సరోజ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముత్తారంలో సమగ్ర ఇంటింటి సర్వే 94 శాతం పూర్తి

## - ఎంపిడిఓ సురేష్



**ముత్తారం.నవంబర్.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సోమవారం ఎంపీడీవో సురేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 94 శాతం సర్వే పూర్తయినట్లు తెలిపారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో 7875 కుటుంబాలను గుర్తించినట్లు తెలిపారు. సోమవారం వరకు 7379 కుటుంబాల నుంచి సర్వే ద్వారా వివరాలు సేకరించినట్లు తెలిపారు. మరో 6 శాతం ఇంకా సర్వే చేపట్టాల్సి ఉందని అంతేగాకుండా ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే అధికారులకు సమాచారం అందిస్తే సర్వే చేపడుతామని తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జివి రామకృష్ణారావు



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ లో సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర మల్లయ్య తల్లి ఎర్ర లచ్చుమ్మ , పచ్చునూర్ గ్రామంలో ముడగాని కనకయ్య గౌడ్, పిన్నింటి పుష్ప ఇటీవల మరణించగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్, నాయకులు శాతరాజు యాదగిరి, అశోక్, దిలీప్, మందల రాజేందర్ రెడ్డి, పిట్టల శ్రీను, శేషి, ఎల్లయ్య,రవి, శ్రవణ్, నారాయణ, అజయ్,సుధాకర్‌రెడ్డిపరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైల్వే గేట్ మరో రెండు రోజులు మూసివేత..




**హుజురాబాద్ నవంబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** హసన్‌పర్తి నుండి కాజీపేట రైల్వే స్టేషన్‌ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్: 06 టిలో అత్యవసర మరమ్మతుల కారణంగా,హసన్‌పర్తి నుండి జయగిరి గ్రామాలను కలిపే రహదారిలోని గేటు గతఎనిమిదిరోజులుగామూసివేయబడిన విషయం విధితమే. దీనినిఅదనంగా మరొక రెండు రోజులు పొడిగిస్తున్నట్టు అనగాఈనెల 20- 11- 2024 వరకుమూసివేయనున్నట్లు సెక్షన్ సీనియర్ ఇంజనీర్ నార్త్ కాజిపేట్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ ఆధ్వర్యంలో చర్లపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తోరూర్ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి మరియు పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెలుగు మురళి కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్లు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులు సమ్మెకు సిద్ధం కండి

## - కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** బసంత్ నగర్ కేశోరం సిమెంట్ కర్మాగార కార్మికులకు ఇవ్వాల్సిన బోనస్ విషయంలో చేర్చలు పలుదపాలుగా జరిగగా చేర్చలు సఫలం కాకపోవడంతో కార్మిక నాయకులు కౌశిక హరి కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం యాజమాన్యంతో చర్చలు జరగగా సాయంత్రం వరకు సమయం ఇచ్చినప్పటికీ వారు దిగి రాలేదు. కావున సమ్మెకు వెళ్తేనే పరిష్కారం అవుతుందని యాజమాన్యం దిగి వస్తుంది. స్వచ్ఛందంగా కార్మికులు సమ్మెలో పాల్గొనాలని, సమ్మెకు వెళ్తేనే బోనస్ సాధ్యమవుతుందని, కావున ప్రతి కార్మికులు సమ్మెలో పాల్గొనాలని అందులో భాగంగా యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ మంగళవారం నల్ల బ్యాడ్జీల ధరించి విధులు కొనసాగిస్తారని, బుధవారం నుంచి టూల్ డౌన్ సమ్మె యధావిధిగా కొనసాగుతుందని అన్నారు. పర్మనెంట్ కార్మిక సోదరులు సమ్మెకు మద్దతు ఇవ్వాలని కౌశిక హరి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు బత్తిని సతీష్, పేరుమండ్ల రమేష్, తీగల తిరుపతి, సాధిక్, పూసలు ప్రసాద్,కండే స్వామి, వెంకటేష్ అధిక సంఖ్యలో కార్మికులు ఉన్నారు.

# పత్తి మిల్లును అకస్మికంగా తనికి చేసిన కలెక్టర్



**సుల్తానాబాద్, నవంబర్ 18( ది క్రైమ్ న్యూస్):** పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగచేయవద్దని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సుల్తానాబాద్ మండలం వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మనోహర్, సీసీఐ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కోట వెంకటేశ్వర్లు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల వాసి కోట వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన గత కొంతకాలంగా పద్మశాలీల సమస్యల పైన పోరాటాలు చేయడమే కాక, సంఘ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారు.దాన్ని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఆయనకు రాష్ట్రస్థాయిలో పదవి అప్పగించి గౌరవించింది. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదవి రావడం తన బాధ్యతను పెంచిందని, పద్మశాలీల సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జాతరలోపు దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయిస్తా

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఆవరణలో ఆలయ చైర్మన్ బండారుపెల్లి లక్ష్మణ్ గౌడ్ ఆద్వర్యంలో ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ హాజరై భూమి పూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే కపంపల్లి మాట్లాడుతూ..... దేవాలయానికి ఒక పవిత్రతను చేకూర్చే విధంగా, భక్తుల సౌకర్యార్థం దేవాలయ ఆవరణలో పూజా కార్యక్రమాలు మాత్రమే జరిగే విధంగా ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, ఇక్కడకు వచ్చే ప్రతి భక్తుడు భక్తి తన్వయత్వంలో ఉండే విధంగా 30 లక్షలే కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు మంజూరు చేయించి జాతరలోపు దేవాలయ మరింత అబివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ.... నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం చాలా మహిమాన్వితమైనదని, ప్రతి సంవత్సరం మార్చి నెలలో వారం రోజుల పాటు స్వామి వారి జాతర ఘనంగా జరుగుతుందని ఈ జాతరకు ఇతర రాష్ట్రాల నుండి అనేక మంది భక్తులు వచ్చి స్వామి దర్శనం చేసుకుంటారని, భక్తుల సౌకర్యార్థం దేవాలయానికి ప్రహరి గోడ భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని, దేవాలయ ఆవరణలో ఎన్నో కళ్యాణాలు జరుగుతున్నాయని, గత పది సంవత్సరాల క్రితమే ఇక్కడ కళ్యాణ మండప నిర్మాణాన్ని మొదలుపెట్టారని కాని అది పూర్తి కాలేదని, కళ్యాణ మండపం నిర్మాణం కూడా పూర్తి చేయించాలని ఎమ్మెల్యేని కోరారు. అలాగే ఆలయానికి సంబంధించిన భూములు కొందరు ఆక్రమించారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటిని కూడా ఆలయానికే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లిని చైర్మన్ లక్ష్మణ్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపెల్లి రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మార్క నర్సయ్య, నాయకులు తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావు,రాములు, బండారి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు భూత్కూరి శ్రీనివాస్ ,గాండ్ల అంజయ్య, కవ్వంపల్లి మహేష్,జింక శ్రీనివాస్, గోలి నర్సయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజుల చెర నుండి చెరువును విడిపించండి సారు...!:

## ఇట్లు వచ్చునూరు గ్రామప్రజలు



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం వచ్చునూర్ లోని ముదిరాజ్ సంఘానికి చెందిన కొందరు వ్యక్తులు గ్రామంలోని చెరువును గ్రామపంచాయతీకీ చెందకుండా కబ్జాచేసి వేలం వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని చెరువును గ్రామపంచాయతికే చెందే విధంగా సంభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన ప్రజలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వచ్చునూర్ లోని ఈదుల చెరువు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ క్రింద ముంపునకు గురికాగా గ్రామంలోని వరద నీరు చెరువు ద్వారా డ్యాంలో కలుస్తుండడంతో గ్రామంలోని ముదిరాజ్ సంఘానికి చెందిన కొందరు వ్యక్తులు చెరువును కబ్జాచేసి మత్తడిని పెంచి వేలం వేస్తున్నారని, మత్తడి పెంచడం ద్వారా నీటి నిలువ సామర్థ్యం తగ్గి సమీపంలో ఉన్న పట్టా భూమి పొలాలు మునిగి పొలాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మత్తడిని పెంచడంతో చెరువు కట్ట పైనుండి నక్షలో ఉన్న దారి మునిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే స్పందించి చెరువు కట్టపై దారి ఉండేట్లు మత్తడి తొలగించి చెరువును అక్రమంగా స్వాధీనం చేసుకుని వేలం వేస్తున్న ముదిరాజ్ వ్యక్తులపై విచారణ జరిపి చెరువు గ్రామపంచాయతీకే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప్పులేటి రాజు, వడ్డకొండ శివశంకరయ్య, ఉప్పులేటి సతీష్, ఉప్పులేటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.


# అధికంగా యాంటీబయాటిక్స్ వాడకూడదు...

## - డిప్యూటీ డిహెచ్ఎంఓ డాక్టర్ చందు



**హుజురాబాద్ నవంబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ డివిజన్ పరిధిలోని వావిలాల, ఇల్లంతకుంట, చెల్పూరు, వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సూపర్వైజర్స్ మరియు ఏఎన్ఎం లకు సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంట లో (ఏ ఎం ఆర్ )మీద డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏఎంఆర్ నవంబర్ 18 తేదీ నుండి 24 తేదీ వరకు ఉంటుందని ఈ సంవత్సరం కూడా ఈనెల 18న తేదీ నుండి 24వ తేదీ వరకు ఈ వీక్ క్యాంపెయిన్ లో వైద్య సిబ్బంది ప్రజలకు మితిమీరిన యాంటీబయాటిక్స్ వాడడం వల్ల జరిగే దుష్ప్రభావాలు గురించి ప్రజలకు వివరించాలని బ్యాక్టీరియా వైరస్ లు శిలీంద్రాలు కాలక్రమంలో మారుతుంటాయి కావున అనవసరంగా అంటీ బయోటిక్స్ వాడొద్దని గ్రామాలలో సరైన శిక్షణలేని వారిని సంప్రదించవద్దని అర్హత ఉన్న వైద్యుడు సూచించిన మందులు మాత్రమే వాడాలని ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించాలని వైద్య సిబ్బందికి సూచించారు - ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి, - డి సి హెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్... వావిలాల, వీణవంక ,చెల్పూరు ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సూపర్వైజర్స్ ఏఎన్ఎం లకు జమ్మికుంట మరియు హుజురాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని డి సి హెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ కోరడం జరిగింది ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగితే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉంటాయని గర్భిణీలకు వివరించాలని ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, సివిల్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ప్రణీత గైనకాలజిస్ట్, శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ అరుణ, సదానందం, విజయ మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**సుల్తానాబాద్, నవంబర్18(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద (భిక్ష) వితరణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. స్థానిక నీరుకుల్ల రోడ్డులో గల శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో అయ్యప్ప స్వాములకు మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి డాక్టర్ అయిల రమేష్ - రాధా దంపతులు వారి కుమారుడు గోకుల్ బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అయిల రమేష్ లు మాట్లాడుతూ మండల కేంద్రంలో గల అయ్యప్ప దేవాలయంలో జనవరి మాసం వరకు నిత్య అన్న ప్రసాధం (బిక్ష) కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, భక్తులు అయ్యప్ప స్వాములు భిక్ష ఏర్పాటు చేసేవారు దేవాలయంలో సంప్రదించాలని కోరారు. రానున్న రోజుల్లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు అందరి సహాయ సహకారాలతో కృషి చేస్తామన్నారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ (భిక్ష) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అబ్బు బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, కోశాధికారి అల్లం సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు మిట్టపల్లి మురలీధర్ గురుస్వామి, ఉపాధ్యక్షులు టి.కే. ప్రభాకర్, నాగుల కుమారస్వామి, ఆరేపల్లి రత్నం, కమిటీ బాధ్యులు లెక్కల గంగాధర్, సముద్రాల విష్ణు, దుగ్యాల సంతోష్ రావు, టి.కే. తిరుపతి, చేపూరి రవీందర్, గరిగే శ్రీనివాస్, నల్లవెల్లి సతీష్, డాక్టర్ రామిడి శ్రీనివాస్, పిడుగు పోచాలు, ఎల్లే శాంతయ్య, టి.కే.రాజు, వేగోళం శంకర్ గౌడ్, కొయ్యడ చిరంజీవి, చిన్నాల రమేష్, ఆరెపల్లి ప్రవీణ్, రామిడి రవీందర్, తాండ్ర శ్రీధర్, బండారి సూర్యం, వెంకటేష్, గెల్లు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యార్థులను అభినందించిన కలెక్టర్ పమేలా సత్పతి



**తిమ్మాపూర్ (ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని శ్రీచైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు ఈ నెల 16 మరియు 17 వ తేదీన సంగారెడ్డి జిల్లా సదాశివపేట లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ -19 రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి 68వ ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 59 కేజీలల విభాగంలో ఎ.అక్షిత బంగారు పతకం, 44 కేజీల విభాగంలో ఇ.శరణ్య బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికవగా, 52 కేజీల విభాగంలో తేజస్విని, 40 కేజీల విభాగంలో మహిత వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విజేతలకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలు డిసెంబర్ 20 నుండి 24 తేదీలలో మధ్యప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చైర్మన్ రమేష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డీన్ జగన్మోహనరెడ్డి, పిడి లెంకల మహిపాల్ రెడ్డి,తైక్వాండో కోచ్ బుర్ర ప్రవీణ్ కుమార్, పిఈటి రామక్రిష్ణ పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని లక్ష్మీ నగర్ లో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెద్దపల్లి పట్టణానికి చెందిన సూరెడ్డి ప్రసాద్ రెడ్డి(46) వృత్తిరీత్యా హైదరాబాదులో ఉంటుండగా సోమవారం పెద్దపల్లి పట్టణానికి వచ్చి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల తన ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందాడు. కాగా మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.ఆర్థిక లావాదేవీల లేక మరే ఇతర కారణాల వలన ఆత్మహత్య చేసుకున్నాడో వివరాలు తెలియాల్సి ఉంది.

# సమగ్ర సర్వేలో వ్యక్తిగత వివరాలు గోప్యత పాటించాల్సిందే

## - డి.హెచ్.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్



**పెగడపల్లి, నవంబర్ .18 (ది క్రైమ్ న్యూస్):** వ్యక్తిగత వివరాలు గోపిక పాటించాల్సిందేనని సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతే మరింత ప్రమాదం ఉంటుందని డి.హెచ్.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనన ఇంటింటి సర్వేలో భాగంగా సేకరిస్తున్న సమాచారం లో వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగే అవకాశం ఉందంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో దీనిపై ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.ఎస్) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ కోరారు జగిత్యాల జిల్లా పరిధిలోని పెగడపల్లి మండలం,కీచులాటపల్లి గ్రామంలో ఇంటింటి సర్వేలో భాగంగా సర్వే వివరాలు పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ... కులగనన సర్వే మంచిదే అయినప్పటికీ అందుకు సంబంధించిన అంశాలకే పరిమితం అవ్వాలని ఆయన సూచించారు. అసలే రోజు రోజుకి దేశంలో, రాష్ట్రంలో వందలకొద్ది సైబర్ నేరాలు పెచ్చుమీరి ప్రజలకు చెందిన కోట్లాది రూపాయలను సైబర్ నేరస్తులు గల్లంతు చేస్తున్న నేపథ్యంలో కుల గణన సందర్భంగా సేకరిస్తున్న సెల్ నెంబర్లు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డు నంబర్ తదితర వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కుతే మరింత ప్రమాదం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇట్టి వివరాలు సైబర్ నేరస్తులకు చిక్కకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అవసరం లేని వివరాలను సర్వేలో సేకరిస్తున్నారని కొన్ని ప్రశ్నల పట్ల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగే అంశాలను బహిర్గత పరచాల్సిన అవసరం లేదని కోర్టులు సైతం చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారే అన్నారు ప్రైవసీ యాక్ట్ ఆర్టికల్ 21 ప్రకారం వ్యక్తిగత సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని ఇప్పుడు నేడు ముఖ్యమంత్రి కులగనన సర్వేకు సేకరణకు సంబంధించి ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రశ్నలను తక్షణమే తొలగించాలని ఇరుగురాల భూమేశ్వర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుంది

## - బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులమీద నాయకులపై కక్షసాధింపు చర్యలు: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం పోలీస్ మయం అయ్యింది. ప్రభుత్వం ఏమి చెబితే పోలీసులు అదే చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నడూ చూడని పాలన కాంగ్రెస్ పాలిస్తుందని రాష్ట్రం లో దౌర్జన్యం దమనకాండ కొనసాగుతుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని పోలీసులే ప్రభుత్వం అన్నట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. న్యాయాన్ని రక్షించాల్సిన పోలీసులు అన్యాయం వైపు నిలుస్తున్నారన్నారు. రామగుండంలో నలుగురు మహిళా కార్పోరేటర్ల పై పోలీసు ఉన్నతాధికారి అసభ్య పదజాలంతో మాట్లాడడం దారుణమన్నారు. కృష్ణ నగర్ లో డిప్యూటీ మేయర్ పై పెట్రోల్ పోసిన వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేయలేదని ఫిర్యాదు చేసిన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానాలు వస్తున్నాయన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని తిలక్ నగర్ , లక్ష్మి నగర్, చౌరస్తాలో నిరు పేదల కట్టడాలు అక్రమంగా కూల్చివేశారు. వారి ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా వారి జీవితాలను రోడ్డు పై పడేశారన్నారు. సింగరేణి, మున్సిపల్ అధికారులు ఈ కుల్చివేతలు ఎందుకు చేస్తున్నారో ఎవ్వరి కోసం నూతన కాంప్లెక్స్ నిర్మాణాలు చేస్తురో సమాధానం చెప్పాలన్నారు. బీ ఆర్ ఎస్ కార్పొరేటర్ అనే ఒకే ఒక్క కారణంతో సిరి ఫంక్షన్ హాల్ కూల్చివేశారని హైకోర్టు నుండి స్తే ఆర్డర్ వున్న కుట్రపూరితంగా కూల్చివేశారన్నారు. పోలీసులు నిస్పాక్షపాతంగా వ్యవరించాలి. పోలీసులు పాలకుల అదేశాలను అమలు చెస్తాం అన్న తీరు బాగలేదని రామగుండంలో దౌర్జన్యఖండ నడుస్తుందన్నారు. ఈ విలేఖరుల సమావేశం లో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణీ కుమ్మరి శ్రీనివాస్ రమణారెడ్డి కవిత సరోజిని నాయకులు నడిపెల్లి అభిషేక్ రావు మేతుకు దేవరాజు నూతి తిరుపతి పిల్లి రమేష్ బుర్ర శంకర్ గౌడ్ సట్టు శ్రీనివాస్ తోకల రమేష్ జడ్సన్ అడ్లూరి రాములు ఇరుగురాళ్ల శ్రావన్ కర్రీ ఓదేలు కొడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య కిట్లు గీతా కార్మికులకు

## త్వరగా అందించి ప్రమాదాలు నివారించాలి

### - మోకుదెబ్బ గౌడ సంఘం



మానకొండూర్(ది క్రైం న్యూస్ ): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూరులో నాలుగు రోజుల క్రితం తాటి చెట్టుపై నుండి కిందపడి మృతి చెందిన ముడగోని కనకయ్య గౌడ్ కుటుంబాన్ని సోమవారం సర్వాయి పాపన్న మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు కత్తి ప్రభాకర్ గౌడ్, మండలాధ్యక్షుడు నేరెల్ల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడగోని బుచ్చయ్య గౌడ్ మాట్లాడుతూ..... బాదిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే 10 లక్షల ఎక్స్రేషియా ప్రకటించి, బీసీ కార్పొరేషన్ నుండి 25000/- తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించాలని, కనకయ్య కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, ఉపాది కల్పించాలని డిమాండ్ చేస్తూ తాడిచెట్టు ప్రమాదాలు తగ్గాలంటే ప్రభుత్వం చేపట్టిన కాటమయ్య రక్షణ కవచం కిట్లు అతి త్వరగా గీతా కార్మికులందరికీ సరఫరా చేసి వృత్తి ప్రమాదాలు నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని వీరస్వామి గౌడ్ ,మార్టూరు శ్రీనివాస్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి పేరుమాండ్ల సదానందం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రావల తిరుపతి గౌడ్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు జితేందర్ గౌడ్, కెళ్ళెడు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొమ్మ సతీష్ గౌడ్ , గ్రామ శాఖ యువత అధ్యక్షులు ఎరుకొండ అన్వేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పంజాల సదయ్య గౌడ్, ముడగోని సతీష్ గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# న్యూ మిలీనియం స్కూల్లో మండల విద్యాధికారి తనిఖీ..



**జమ్మికుంట నవంబర్ 18 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని న్యూ మిలీనియం స్కూల్ పై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గతంలో ఎంఈఓ కి ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు సోమవారం న్యూ మిలీనియం స్కూల్ పై ఎంఈఓ తనిఖీలు నిర్వహించారు.విద్యార్థి సంఘాల తో పాటు స్కూల్లోకి వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ తనిఖీలలో భాగంగా స్కూల్లో ఉండాల్సినటువంటి కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ఒక చోట నుండి మరొక చోటికి మార్చినప్పటికీ స్కూల్ షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మిలీనియం స్కూల్లో ఐఐటి నీట్ ఫౌండేషన్ పేరిట వేలాది రూపాయలు దండుకుంటు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తుందన్నారు. ఎందుకంటే ఐఐటి ఫౌండేషన్ కి అసలు ఎటువంటి అనుమతులు లేవని అన్నారు. అట్టి స్కూల్లో బాస్ స్కీం విద్యార్థులు ఉన్నప్పటికిని ఒకే హాస్టల్ ఒకే స్కూల్ బిల్డింగ్ లో విద్యను బోధించడం సరైన పద్ధతి కాదని, న్యూ మిలీనియం స్కూల్లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తన దగ్గర ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేవని చెబుతూ ఏ ఒక్క అనుమతి పత్రం అడిగిన నాకు తెలియదు అనే జవాబు మాత్రమే ఇవ్వడం జరిగిందనీ మండల విద్యాధికారి కి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోగా హాస్టల్లో, క్లాసు రూమ్ లో ఇష్టం వచ్చినట్టు పిల్లలను కింద కూర్చోబెట్టడం జరిగిందని అన్నారు. స్కూల్లో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే కనీసం ఫైర్ సేఫ్టీ కూడా లేదని అలాగే వసతి గృహంలో వంటకు కమర్షియల్ మొద్దులు కాకుండా ఇంటిలో వాడే నార్మల్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారని దానివలన ప్రమాదం జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. సెక్షన్లు వేరైనా ఒకే తరగతి గదిలో తరగతులు నిబంధనలు విరుద్ధంగా




నిర్వహిస్తున్నారు. పిల్లలను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తుంది న్యూ మిలీనియం స్కూల్ పైన శాఖపరమైన చర్యలు తీసుకొని వారి యొక్క స్కూల్ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పిల్లలందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఎండి సజ్జు, అమ్మ వెంకటేష్ యాదవ్, గట్టు సాయిరాం, బత్తుల రాజు, కరంకొండ శ్రావణ్ కుమార్, చెల్పూర్ రాములు, కొత్త గణపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణుల ఆరోగ్యానికి పోషకాహారం అవసరం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పి.సుగుణాకర్ రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, ప్రాజెక్టు ఇన్చార్జి లక్ష్మీనారాయణ విజ్ఞప్తి మేరకు ఈ పోషకాహార పంపిణీకి నర్సింగ్ ఆఫీసర్ జి. పద్మావతి చేయూతను అందించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల గర్భిణీలు రక్తహీనత సమస్య ఎదుర్కొంటున్నారని, దాన్ని అధిగమించేందుకు పోషకాహారం తీసుకోవడం తప్పనిసరని పేర్కొన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు జన్మనిచ్చే వరకు ఎలాంటి ఆరోగ్య సమ స్యలు తలెత్తకుండా ఉండేందుకు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు.పెద్ద వంగర లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు. దాతల సహకారంతో పోషకాహారం అందించిన అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గిరి ప్రసాద్, మిరాజ్, ప్రియాంక మానస డీపీఎంఓ వనాకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


# సమగ్ర సర్వేలో కోడ్స్‌లో తప్పులు దొర్లవద్దు

## - రామగిరి ఎంపీడీఓ శైలాజ రాణి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో కోడ్స్ లో తప్పులు దొర్లవద్దని ఎంపీడీఓబద్రి. శైలాజరాణి కోరారు. రామగిరి మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం సమగ్ర సర్వే కు సంబందించి సమీక్ష సమావేశం జరిగింది. అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతంగా జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాల పై సర్వే నిర్వహిస్తుందని అన్నారు. సర్వే చేస్తున్న క్రమంలో నింపే ఫారంలలో కోడ్స్ సక్రమంగా వేయాలని ఆమె సూచించారు.కోడ్స్ పై ఉన్న అనుమానాలను ఆమె నివృత్తి చేశారు. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటు,సక్రమంగా ఫారంలు నింపాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస,మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్,ఆర్.ఐ లు కే. మహేష్, రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి,ఏ.ఎస్.ఓశైలాజ,గ్రిడ్ఏ.ఈవాసవి,ఉపాధిఈ.సీరాసపల్లి లక్ష్మన్ లు పాల్గొన్నారు.

# అప్పుల బాధలు తాళలేక వ్యక్తి బలవన్మరణం



**మానకొండూర్(ది క్రైం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూరు గ్రామానికి చెందిన పడాల శ్రీధర్ గౌడ్ (37)అనే వ్యక్తి ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన సోమవారం గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... పడాల శ్రీధర్ గౌడ్ గ్రామంలో టెంట్ హౌస్ నడుపుతూ, కోంత పోలాన్ని కూడా కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు.ఇదేక్రమంలో పొలానికి పెట్టుబడికి, కుటుంబ పోషణకై అప్పులు చేశాడు. చేసిన అప్పులు తీర్చే పరిస్థితి లేక కుటుంబ పోషణ భారమై జీవితం పై విరక్తి చెంది వ్యవసాయ పోలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడి మృతి చెందాడు.మృతునికి భార్య,ఒక కుమారుడు, కూతురు ఉండగా విషయం విన్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ ఇంచార్జీ సి.ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

# రామడుగు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి...



**కరీంనగర్ టౌన్, నవంబర్18(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రామడుగు పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా, ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో రామడుగు పోలీస్ స్టేషన్ ఎస్సై వి.శేఖర్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో ప్రతిభ చాటిన.. వైరా వాణి విద్యాలయ విద్యార్థులు..

**- మధిర బాలోత్సవ్ లో ప్రదర్శనలతో విద్యార్థులకు బహుమతులు..**

**- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు, వాణి..**




**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** వైరా వాణి విద్యాలయ విద్యార్థులు జాతీయస్థాయిలో మధిర పట్టణంలో నిర్వహించిన బాలోత్సవ్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.. ఈనెల 15, 16వ తేదీల్లో జాతీయ స్థాయిలో సీనియర్ జానపద నృత్య విభాగంలో కే నందిని, ఏ చత్రిక, కే గౌరీ, సాయి జాక్షిత, ఏ ప్రనాద్, సఫియా రోషిని , దీక్షిత షమ్ముఖశ్రీ అనే విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించగా.. నీ సత్తా చాటుకో విభాగంలో ఎం సాయి ప్రణవ్ అనే విద్యార్థి ప్రథమ బహుమతి సాధించారు.. నీతి పద్యాలు జూనియర్స్ విభాగంలో షేక్ సుహేల్ వాహిద్ అనే విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచి కౌన్సిలేషన్ బహుమతి పొందారు.. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులనుశ్రీ వాణి వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు చుండూరు వాణి లు ప్రత్యేకంగా అభినందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని మొట్టమొదటి స్థానంలో నిలుస్తున్నారని తెలిపారు..విద్యార్థులను ఉన్నతంగా రాణించేందుకు మా వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ప్రముఖ గాయకురాలు షేక్ బేగం, డాన్స్ మాస్టర్ వి కిరణ్, ఉమా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు





# పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి సంస్థ

**- సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు - దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంట్ - రోజుకు 500 కేజీల కార్బన్ డయాక్సైడ్ నుండి 180 కేజీల మిథనాల్ తయారీ - కోల్ ఇండియా, ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏర్పాటు - ప్రయోగం సఫలం అయితే భారీ మిథనాల్ యూనిట్ స్థాపనకు సంసిద్ధం - డిసెంబరు 31 నాటికి పూర్తి - సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**



**రామగిరి,నవంబర్ 18(ది క్రైమ్ న్యూస్):** పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్ లో చేపట్టనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తెలియజేశారు. ఈ త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇ.ఎస్.పీ. (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి అనుమతించ బడిన వాయువు నుండి మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. పూర్తయిన సివిల్ నిర్మాణాలు: ఈనెలలో యంత్రాల ఏర్పాటు :కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి. సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో :సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ అయిన సీఎం పిడిఐఎల్ వారి ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత మరియు ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్ సైంటిఫిక్ రీసెర్చ్ మరియు బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది. మిథనాల్ తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు



జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించ బోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్, సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో, ప్లైవుడ్, పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు. కనుక వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్‌లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్ల ద్వారా దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.

# క్రిమినల్ ఆచూకీ చెప్పండి..

## పోలీసుల పావలా రివార్డు అందుకోండి..





**రాజస్థాన్:** భయంకరమైన నేరస్థుడిని పట్టుకునేందుకు ఓ రాష్ట్రానికి చెందిన పోలీసులు సరికొత్త పథకాన్ని రచించారు. ప్రస్తుతం పోలీసుల చర్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. నేరస్తుడిని పట్టుకుంటే పోలీసులు ఇచ్చే ప్రైజ్ మనీ వింటే షాక్ అవుతారు. రాజస్థాన్ లోని భరత్‌పూర్ పోలీసులు తన సోషల్ మీడియా పోస్టలలో ఒక నేరస్థుడికి 25 పైసల రివార్డ్‌ను పెట్టారు. ఇది నిజం.. భరత్‌పూర్ పోలీసుల పెట్టిన ఈ పోస్ట్‌పై ఫన్నీ కామెంట్‌ల వర్షం కురుస్తోంది. ఈ నేరస్తుడు మీరు పెట్టిన ఈ రివార్డ్ మనీ గురించి తెలిస్తే.. ఆ బాధను భరించలేక లొంగిపోతాడని ప్రజలు ఫన్నీగా కామెంట్ చేస్తున్నారు. నవంబర్ 15న హ్యాండిల్‌తో భరత్‌పూర్ పోలీసులు ఒక ట్వీట్ చేసారు. ఇది ప్రస్తుతం ముఖ్యాంశాలలో ఒక భాగమైంది. వాస్తవానికి భరత్‌పూర్‌లోని లఖన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఖుబీరామ్ జాట్ అనే వ్యక్తిపై అనేక తీవ్రమైన కేసులు నమోదయ్యాయి. మై నివాసి ఖుబీరామ్ ఫోటోను పోలీసులు సోషల్ మీడియాలో విడుదల చే.. ఈ వ్యక్తి జాడని తెలియజేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతేకాదు ఇతడిని పట్టించిన వారికి 25 పైసలు రికార్డ్ ని అందించనున్నామని వెల్లడించారు. ఈ ప్రైజ్ మనీ చూసి జనాలు ఆలోచనలో పడ్డారు. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంఘటనకు నిజంగా ప్రజల్లో ఓ రేంజ్ లో స్పందన వచ్చింది. దీని వెనుక భరత్‌పూర్ పోలీసుల వ్యూహం ప్రతిబింబిస్తుంది. 25 పైసలు రివార్డు ప్రకటించిన భరత్‌పూర్ పోలీసుల సోషల్ మీడియా పోస్ట్ ను లక్షలాది మంది వీక్షించారు. అదే సమయంలో ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ 25 పైసల రివార్డ్ నగదు రూపంలో ఇవ్వబడుతుందా లేదా చెక్కు రూపంలో ఇవ్వబడుతుందా అని ఒకరు చమత్కరించారు. మరోకరు మాట్లాడుతూ ఈ నిందితుడి అనుచరులు కూడా మీపై పోలీసులు ఎంత రివార్డు ప్రకటించారు అని అడగలేరని కామెంట్ చేశారు. మరొకరు రివార్డ్ ను అందుకున్న వారి ఇంటిపై దాడులు చేస్తారా అని కామెంట్ చేయగా.. ఇంకొకరు రివార్డ్ డబ్బును చూసిన తర్వాత.. ఈ నిందుతుడు లొంగిపోతాడు లేదా ఆత్మహత్య చేసుకుంటాడా అంటూ వ్యాఖ్యానించారు.

# అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్..

## శబరిమలకు అదనపు విమాన సర్వీసులు..

**కేరళ:** కేరళలోని అయ్యప్ప స్వామి ఆలయం శబరిమల దివ్యక్షేత్రాన్ని ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు దర్శించుకుంటారు. ప్రధానంగా డిసెంబర్ జనవరి నెలల్లో జరుగుతున్న మండల మకరవిళక్కు పూజల సమయంలో భక్తుల సంఖ్య బాగా ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో, వారి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు ప్రభుత్వం, విమానయాన సంస్థలు అదనపు విమాన సర్వీసులు ప్రకటించాయి. శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. ప్రత్యేకంగా సంక్రాంతి, మకరవీధి పూజలు సమయంలో భక్తుల తాకిడి ఒక పెద్ద సవాలుగా మారింది. దీంతో, ప్రభుత్వాలు, విమానయాన సంస్థలు భక్తుల రవాణాకి అదనపు విమాన సర్వీసులు అందించాలని నిర్ణయించాయి. ఈ అదనపు విమాన సర్వీసులు శబరిమల దర్శనానికి వచ్చే భక్తులకు ఒక గొప్ప పరిష్కారంగా మారాయి. భక్తులు, విమాన సేవల ద్వారా త్వరగా తమ లక్ష్యానికి చేరుకోగలుగుతున్నారని అభిప్రాయపడుతున్నారు. శబరిమలై భక్తుల సౌకర్యార్థం చెన్నై నుంచి కొచ్చికి రోజుకు ఎనిమిది విమానాలు నడుపుతున్నట్టు విమానాశ్రయ అధికారులు పేర్కొన్నారు. చెన్నై నుంచి నడిచే ఎనిమిది విమానాలతో పాటు బెంగళూరు నుంచి చెన్నైకి వచ్చే మూడు విమానాలు కొచ్చి వరకు పొడిగించారు.జనవరి 25వ తేదీ వరకు ఇది అమల్లో ఉంటుంది. అలాగే ఎయిరిండియా ఎక్స్ప్రెస్, ఇండిగో, స్పైస్ జెట్ సంస్థలు చెన్నై నుంచి కొచ్చికి విమాన సేవలందిస్తాయి. కాగా మండల సీజన్ డిసెంబర్ 26 వరకు కొనసాగుతుంది. వచ్చేనెల 30 నుంచి మొదలయ్యే మకరవిళక్కు సీజన్ 2025 జనవరి 20 వరకు కొనసాగుతుంది. అప్పుడు కూడా మండల దీక్షలు తీసుకున్న అయ్యప్ప స్వాములు భారీగా తరలివస్తారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో విమాన సంస్థలు కూడా అదనపు సర్వీసులు నడిపేందుకు రెడీ అవుతున్నాయి.



# వందే భారత్ రైలు భోజనంలో కీటకాలు..

## స్పందించిన రైల్వే శాఖ.. రూ.50 వేలు జరిమానా!



**తిరునెల్వేలి-చెన్నై :** వందే భారత్ ప్రీమియం రైలు.. ఇది అత్యంత ఆధునికమైన, కొత్త సౌకర్యాలను కలిగి ఉంది. అయితే ఆహార నాణ్యతకు సంబంధించి అనేకసార్లు ప్రయాణికుల్ని ఆందోళనకు గురిచేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా మరో సంఘటన చోటు చేసుకుంది. తిరునెల్వేలి-చెన్నై వందే భారత్ రైలులో సప్లై చేసిన ఆహారంలో సజీవ కీటకాలు కనిపించాయి. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం పెద్ద సభను తాకింది. దీనికి సంబంధించి వీడియోను కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగుర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ట్యాగ్ చేశారు. కాగా, ఇప్పుడు రైల్వే శాఖ కఠిన చర్యలు తీసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. తిరునెల్వేలి-చెన్నై వందేభారత్ రైల్లో వడ్డించే ఆహారంలో సజీవ కీటకాలు ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ వీడియోను షేర్ చేశారు. నిర్వాహణ లోపం, పరిశుభ్రత, ప్రయాణికుల ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రీమియం రైళ్లలో ఆహార భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలంటూ ఈ పోస్ట్‌లో ఎంపీ రైల్వే మంత్రిని ట్యాగ్ చేశారు. ఎంపీ చేసిన పోస్ట్‌కు దక్షిణ మధ్య రైల్వే వేగంగా స్పందించింది. తిరునెల్వేలి-చెన్నై వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైల్లో సప్లై చేసిన ఫుడ్ శాంపిల్స్‌ను సేకరించి పరీక్ష కోసం పంపినట్లు దక్షిణ రైల్వే వెల్లడించింది. ఫుడ్ ప్యాకెట్ మూతపై పురుగులు అంటుకున్నట్టు విచారణలో తేలిందని రైల్వే అధికారులు చెప్పారు. ఈ వ్యవహారంలో సర్వీస్ ప్రొవైడర్‌కు రూ. 50,000 జరిమానా కూడా విధించినట్టుగా పేర్కొన్నారు. ఫుడ్ సప్లయర్‌పై చర్యలు తీసుకున్నట్టుగా వెల్లడించింది. ఆహార నాణ్యతకు సంబంధించి రైల్వే శాఖ కట్టుబడి ఉందని, ప్రయాణికుల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తున్నామని స్పష్టం చేసింది.

# ఆరోగ్య బీమా ఎంత ఉండాలి?
# ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ అంటే ఏంటి?

ఈ రోజుల్లో చాలా మందికి అనారోగ్య సమస్యలు దరి చేరుతున్నాయి. మారుతున్న జీవనశైలి కారణంగా మనిషి రోగాల బారిన పడుతున్నాడు. ఇటీవల కాలంలో ఆరోగ్య సంరక్షణ అనేది చాలా కుటుంబాలకు పెద్ద సవాలుగా మారింది. ప్రబలుతున్న వ్యాధులు, పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ప్రతి ఒక్కరూ తగిన ఆరోగ్య బీమా కవరేజీని పొందడం చాలా అవసరం. దేశంలో పెరుగుతున్న వైద్య ఖర్చుల వల్ల ఆరోగ్య బీమా అనేది ఒక ఎంపికగా కాకుండా అవసరంగా మారింది. తగినంత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడం నేడు ప్రతి ఒక్కరికీ ప్రాథమిక అవసరం. మీ ఆరోగ్య పాలసీకి సరైన కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు కింద పేర్కొన్న అంశాలను గుర్తుంచుకోవాలి. బీమా కవరేజ్ ఎంతుండాలి? ఆరోగ్య బీమా కవరేజీ మొత్తం వ్యక్తిగత/కుటుంబ పరిస్థితులు, అవసరాలను బట్టి మారుతుంది. 4 నుంచి 5 మంది ఉన్న కుటుంబానికి వైద్య బీమా కవరేజీ మొత్తం సంపాదించే వ్యక్తి వార్షిక ఆదాయంతో సమానంగా ఉండొచ్చు. లేదా రూ.10 లక్షల ఆరోగ్య బీమాను తీసుకుంటే మంచిది. దీనికన్నా తక్కువ బీమా కవరేజీ ఉంటే భవిష్యత్‌లో ఆర్థిక ఇబ్బందులుండే అవకాశం ఎక్కువ. అయితే, తక్కువ ఆదాయమున్నవారు సైతం ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ ఖర్చులను బట్టి రూ.5 లక్షల బీమా కవరేజీ గల పాలసీ తీసుకుంటే కొంతలో మేలని బీమా రంగ నిపుణులు భావిస్తున్నారు. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఎవరైనా వారి కుటుంబానికి వైద్య బీమాను కొనుగోలు చేయాలనుకున్నప్పుడు ఫ్యామిలి ఫ్లోటర్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు. విడిగా తీసుకునే బీమా పాలసీతో పోలిస్తే దీనిలో ప్రీమియం మొత్తం తగ్గించుకోవచ్చు. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్స్ కింద బీమా పరిధిలో ఉండే కుటుంబ సభ్యులందరూ ఫ్లోటర్ ప్రాతిపదికన ఒకే బీమా మొత్తాన్ని




పంచుకుంటారు. కుటుంబ సభ్యులందరికీ ఒకే సంవత్సరంలో క్లెయిమ్స్ వచ్చే అవసరం తక్కువ కాబట్టి కుటుంబంలో ఒకరిద్దరికి ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు బీమా అవసరాలు పెరిగినా కూడా ఇబ్బందులు ఉండవు. ఉదాహరణకు నలుగురు సభ్యులున్న కుటుంబం కోసం రూ.10 లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ ఆరోగ్య బీమా పాలసీ తీసుకుంటే, దాని ప్రీమియం అదే సభ్యులు విడి విడిగా తీసుకునే పాలసీల ప్రీమియం కంటే తక్కువగా ఉంటుంది. వ్యక్తి వయసు-ప్రీమియం బీమా కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు బీమా కొనుగోలు చేసే వ్యక్తి వయసును పరిగణనలోకి తీసుకోవాలి. సీనియర్ సిటిజన్స్‌కు వారి వయసు రీత్యా అనారోగ్యాలు వచ్చే అవకాశం ఎక్కువే. నేటి వైద్య ద్రవ్యోల్బణం దృష్ట్యా, మెరుగైన ఆసుపత్రిలో బైపాస్ సర్జరీకి రూ.2-4 లక్షలు వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఆసుపత్రులలో చిన్న స్థాయి శస్త్రచికిత్సలకు కూడా రూ.1-2 లక్షల వరకు ఖర్చవుతుంది. అందువల్ల సీనియర్ సిటిజన్స్ ఉన్నప్పుడు తగినంత బీమా హామీ గల పాలసీని తీసుకోవడం అవసరం. కానీ, బీమా మొత్తంతో పాటు ప్రీమియం కూడా పెరుగుతుంది. బీమా కంపెనీలు సాధారణంగా సీనియర్ సిటిజన్స్‌కు ఎక్కువ ప్రీమియం వసూలు చేస్తాయి. రిస్క్ తక్కువగల 35 ఏళ్ల వ్యక్తి రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకుంటే వార్షిక ప్రీమియం సుమారుగా రూ.7,000-10,000 వరకు అవుతుంది. అదే 60 ఏళ్ల వయసు గల వ్యక్తి రూ.5 లక్షల బీమా పాలసీ తీసుకుంటే ప్రీమియం సుమారుగా రూ.22,000-25,000 వరకు ఉంటుంది. వైద్య చరిత్ర, ఆసుపత్రి రకం పాలసీ మొత్తాన్ని ఎంచుకునేటప్పుడు మీ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కూడా పరిగణించాలి. పాలసీ తీసుకునేవారు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులతో బాధపడుతుంటే తప్పనిసరిగా అధిక బీమా మొత్తాన్ని ఎంచుకోవాలి. వీరు మిగతా వారితో పోలిస్తే తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఎక్కువ. పాలసీ కవరేజీ మొత్తాన్ని ఎంచుకోవడానికి ముందు ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య చరిత్రను తనిఖీ చేయాలి. ఇప్పటికే ఉన్న వ్యాధులతో ఉన్న వ్యక్తి తరచూ క్లెయిమ్స్ చేసే అవకాశం ఎక్కువ. అందుకే ఆ వ్యక్తి మెడికల్ హిస్టరీలో అనారోగ్యాలు ఉన్నట్లయితే సాధ్యమైనంత ఎక్కువ కవరేజీ తీసుకోవడం మంచిది. కొన్ని ముందస్తు వ్యాధుల విషయంలో మినహాయింపులు ఉంటాయి. ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పాలసీ కవరేజీ మొత్తాన్ని నిర్ణయించే సమయంలో అనారోగ్యం కలిగినప్పుడు చికిత్స పొందాలనుకుంటున్న ఆసుపత్రి రకాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. చిన్న, మధ్యతరహా ఆసుపత్రులలో కంటే పేరుగల పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య ఖర్చులు చాలా ఎక్కువ. ప్రఖ్యాత ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులను ఇష్టపడే వ్యక్తులు ఎక్కువ బీమా మొత్తాన్ని తీసుకోవాలి. ప్రీమియం: కవరేజ్ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు మీ ఆదాయం, ఆరోగ్య బీమా పథకాన్ని కొనుగోలు చేయగల సామర్థ్యాన్ని గుర్తుంచుకోవాలి. మీ ఆదాయం పరిమితంగా ఉండి, అధిక ప్రీమియంలను చెల్లించలేకపోతే.. మీరు తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకోవడమే మేలు. ఇంకా మీరు పనిచేసే సంస్థలో గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ఉంటే, అదనంగా కొనుగోలు చేసే బీమా పాలసీ మొత్తాన్ని తగ్గించుకోవచ్చు లేదాటాప్‌అప్ ఎంచుకోవచ్చు. బీమా మొత్తం పెంపుదల ఆరోగ్యబీమా పాలసీ పునరుద్ధరణసమయంలో అదనపు ప్రీమియాన్ని చెల్లించి బీమా మొత్తాన్ని పెంచుకోవచ్చు. క్యుములేటివ్ బోనస్ ద్వారా కూడా మీ పాలసీకి సంబంధించిన బీమా మొత్తం పెరుగుతుంది. ఈ బోనస్ మీకు ప్రతి క్లెయిం రహిత సంవత్సరం తర్వాత మంజూరవుతుంది. ఇది ప్రీమియం పెరగకుండానే బీమా మొత్తం పెంచుకునే మార్గం. చివరిగా.. ఆరోగ్య బీమా మొత్తాన్నిఎంచుకునేముందుమీఅవసరాలు,ఆరోగ్యచరిత్రను అంచనా వేయడం చాలా ముఖ్యం.

## రోజు రూ.45 డిపాజిట్‌తో మెచ్యూరిటీ తర్వాత రూ.25 లక్షలు.. అదిరిపోయే ఎల్ఐసీ ప్లాన్!




ఎల్ఐసీ పథకం ఆర్థిక భద్రతకు దీటుగా నిలుస్తోంది. ఇది అన్ని వయసుల వారికి సరిపోయేలా వివిధ రకాల ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. వీరిలో జీవన్ ఆనంద్ పలిశివరుమానాలకు ప్రసిద్ధి. కనీస పెట్టుబడి రూ.45తో ఈ పాలసీ రూ. 25 లక్షలు ఆదాయం సమకూరుతోంది. ఇది ఆర్థిక స్థిరత్వాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన ఎంపికగా చేస్తుంది.జీవన్ ఆనంద్ పాలసీ మెచ్యూరిటీ సమయంలో పాలసీ హోల్డర్లు గణనీయమైన మొత్తం మొత్తాన్ని అందుకుంటారు. ఇది వారి ఆర్థిక భవిష్యత్తును మార్చడానికి వారికి ప్రోత్సాహాన్ని ఇస్తుంది. రోజుకు రూ. 45 లేదా వార్షిక ప్రీమియం రూ. 1358 పెట్టుబడి పెట్టడం ద్వారా 35 సంవత్సరాల పాటు జీవన్ ఆనంద్ పాలసీని పొందవచ్చు. ఈ పాలసీ మెచ్యూరిటీ ప్రయోజనాలను అందిస్తుంది. ఇది పాలసీదారులకు వారి నిర్దిష్ట అవసరాలు, లక్ష్యాలకు అనుగుణంగా అనేక రకాల ఎంపికలను అందిస్తుంది. కనీస హామీ మొత్తం రూ. 1 లక్ష, నిర్ణీత గరిష్ట పరిమితి లేదు. వ్యక్తులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పాలసీని అనుకూలీకరించడానికి అనుమతిస్తుంది. ప్రతి నెలా రూ.1358 పెట్టుబడి పెడితే35 ఏళ్లలో మొత్తం రూ.5 లక్షల 70వేల500 డిపాజిట్ అవుతుంది. పాలసీ మెచ్యూరిటీపై రూ.5 లక్షల సమ్ అష్యూర్డ్ రూ. 8 లక్షల 60 వేలు బోనస్‌గా,రూ. 1 లక్షల 50 వేలు కూడా ఫైనల్ బోనస్‌కు అదనంగా ఇవ్వనున్నారు. పాలసీ వ్యవధి కనీసం 15సంవత్సరాలు ఉంటే పాలసీ వ్యవధిలో బోనస్ రెండుసార్లు చెల్లించబడుతుందని గమనించాలి. పన్ను మినహాయింపు జీవన్ ఆనంద్ పాలసీ పన్ను-రహిత ప్రయోజనాలనుఅందించనప్పటికీ, ఇది పాలసీదారులకు ప్రమాదవశాత్తు మరణం, వైకల్యం కలిగిన రైడర్, ప్రమాద ప్రయోజన రైడర్, కొత్త టర్మ్ ఇన్సూరెన్స్ రైడర్, కొత్త క్రిటికల్ బెనిఫిట్ రైడర్‌తో సహా నాలుగు రకాల రైడర్‌లను అందిస్తుంది. పాలసీదారు మరణించిన సందర్భంలో పాలసీ డెత్ బెనిఫిట్‌లో 125 శాతం పొందేందుకు నామినీకి అర్హత ఉంటుంది.

## మార్కెట్‌లోకి నయా ఈవీ లాంచ్.. తక్కువ ధరలోనే అధునాతన ఫీచర్స్

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా ఈవీ వాహనాల్లో ఈవీ స్కూటర్లను అధికంగా కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్టప్ కంపెనీ దగ్గర నుంచి టాప్ కంపెనీలు వరకూ సరికొత్త ఫీచర్లతో స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా హర్యానాకు చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ జీటీ ఫోర్స్ భారత మార్కెట్లో కొత్త శ్రేణి ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేసింది. ఇప్పుడు ఆఫర్లో ఉన్న కొత్త మోడల్లు జీటీ వెగాస్, టీడీ రైడ్ ప్లస్, జీటీ వన్ ప్లస్ ప్రో, జీటీ డ్రైవ్ ప్రో స్కూటర్ల ధరలు రూ.55,555 నుంచి రూ.84,555 వరకు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జీటీ ఫోర్స్ విడుదల చేసిన స్కూటర్ల గురించి వివరాలను తెలుసుకుందాం. జీటీ వేగాస్ జీటీ ఫోర్స్ లాంచ్ చేసిన జీటీ వెగాస్ రూ.55,555 ఎక్స్-షోరూమ్. ఎలక్ట్రిక్ స్కూటర్ %దీూణజ% మోటార్ మరియు 1.5 లిథియం-అయాన్ బ్యాటరీ ప్యాక్ను ఉపయోగిస్తుంది, ఇది పూర్తిగా ఛార్జ్ చేయడానికి నాలుగు నుండి ఐదు గంటలు పడుతుంది. ఇది స్లో-స్పీడ్ స్కూటర్ కాబట్టి గరిష్ట వేగం గంటకు 25 కిమీకి పరిమితం చేయబడింది. %+ు% ఫోర్స్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 70 కిలోమీటర్ల రైడింగ్ రేంజ్‌ను అందిస్తుంది. జీటీ రైడ్ ప్లస్ తక్కువ-స్పీడ్ స్కూటర్. కాబట్టి ఇది గరిష్టంగా 25 కిలో మీటరల్ల వేగాన్ని అందుకోగలదు. దీని ధర రూ.65,555 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. బ్యాటరీ ప్యాక్ 2.2 కేడబ్ల్యూహెచ్ యూనిట్‌తో వచ్చే ఈ స్కూటర్ 95 కిమీ పరిధిని అందిస్తుంది జీటీ రైడ్ ప్లస్ 680 ఎంఎం శాడిల్ ఎత్తు, 180 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ మరియు 90 కిలోల కర్బ్ బరువును కలిగి ఉంది. జీటీ వన్ ప్లస్ ప్రో రూ.76,555 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఇది హై-స్పీడ్ ఎలక్ట్రిక్ స్కూటర్. ఈ స్కూటర్ గరిష్టంగా 70 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 110 కి.మీల రైడింగ్ రేంజ్ ఉంటుంది. బ్యాటరీ ప్యాక్ పూర్తిగా ఛార్జ్ కావడానికి 4 నుంచి 5 గంటల సమయం పడుతుందని కంపెనీ పేర్కొంది. జీటీ డ్రైవ్ ప్రో జీటీ ఫోర్స్ విక్రయిస్తున్న అత్యంత ఖరీదైన ఎలక్ట్రిక్ స్కూటర్. ఈ స్కూటర్ ధర రూ.84,555 (ఎక్స్- షోరూమ్)గా ఉంది. ఈ స్కూటర్‌లో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌ను ఉపయోగిస్తుంది. ఈ స్కూటర్ క్లెయిమ్ చేసిన రైడింగ్ రేంజ్ 110 కిలోమీటర్లు. బీఎల్‌డీసీ మోటార్ ఉంది. ఈస్కూటర్ గరిష్టంగా 70కిలోమీటర్ల వేగాన్నిఅందుకోవడానికి సహాయపడుతుంది.

## హెచ్‌డీఎఫ్‌సీ నయా క్రెడిట్ కార్డ్ లాంచ్.. అన్ని అవసరాలను తీర్చే ది బెస్ట్ కార్డ్

ప్రస్తుత రోజుల్లో బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ వినియోగదారలుకు కొత్త సౌకర్యాలను అందిస్తున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో బ్యాంకులు అందించే క్రెడిట్ కార్డులు చెల్లింపుల విషయంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. తాజాగా ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ పేరుతో కొత్త డిజిటల్ క్రెడిట్ కార్డ్‌ను పరిచయం చేసింది. వినియోగదారులకు వారి జీవనశైలి ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రయోజనాలను అందించడానికి సౌలభ్యాన్ని అందిస్తోంది. వినియోగదారులు కార్డ్ నుండి అనేక ప్రయోజనాలను పొందవచ్చు. వాటిలో కొన్ని క్యాష్ బ్యాక్, కార్డ్ డిజైన్లను వ్యక్తిగతీకరించడం, వారి ప్రాధాన్య బిల్లింగ్ సైకిల్ తేదీని ఎంచుకోవడం వంటి ఉన్నాయి. ఈ నేపథ్యంలో హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డు గురించి వివరాలను తెలుసుకుందాం. హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ లక్షణాలు డైనింగ్ వినోదం, ప్రయాణం, కిరాణా, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ వంటి వివిధ వర్గాల నుండి ఏదైనా రెండు ప్యాక్‌ల ఎంపికపై 5 శాతం క్యాష్ బ్యాక్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, పేజాప్ నుంచి ఏదైనా ఒక ఇ-కామర్స్ వ్యాపారి ఎంపికపై 3 శాతం క్యాష్ బ్యాక్ అన్ని ఇతర ఖర్చులపై 1 శాతం అపరిమిత క్యాష్ బ్యాక్. హెచ్‌డీఎఫ్‌సీ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ సభ్యత్వ రుసుము పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్లో చేరడానికి లేదా పునరుద్ధరణ రుసుము రూ. 500తో పాటు వర్తించే పన్నులు వర్తిస్తాయి. అయితే ఈ రుసుమును జారీ చేసిన 90 రోజులలోపు రూ.20,000 వెచ్చించడం ద్వారా లేదా అంతకుముందు సంవత్సరంలో రూ. 1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడం ద్వారా మినహాయించవచ్చు. ఇది స్వయంచాలకంగా తదుపరి సంవత్సరానికి పునరుద్ధరణ సభ్యత్వ ఛార్జీని మాఫీ చేస్తుంది. లాస్ట్ కార్డ్ ప్రొటెక్షన్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డు పోగొట్టుకుంటే ఎలాంటి రుసుము లేకుండా కొత్త కార్డును అందిస్తుంది. కస్టమర్లు తమ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ని ఉపయోగించి చేసిన మోసపూరిత కొనుగోళ్లకు బాధ్యత వహించరని నిర్ధారిస్తుంది. ఈ సదుపాయాన్ని పొందేందుకు వినియోగదారులు కార్డు పోగొట్టుకున్న 24 గంటల లోపు కాల్ సెంటర్‌కు నివేదించాల్సి ఉంటుంది. పేజాప్‌తో అనుసంధానం కస్టమర్లు పేజామ్ ద్వారా క్రెడిట్ కార్డ్ కోసం ఆన్‌బోర్డ్ చేస్తారు. అక్కడ వారు తక్షణమే డిజిటల్ క్రెడిట్ కార్డ్ ని అందుకుంటారు. పేజాప్ ద్వారా వినియోగదారులు తమ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్‌ని కార్డ్ నియంత్రణలు, రివార్డు, ఈఎంఐ డాష్ బోర్డ్, స్టేట్‌మెంట్లు, రీపేమెంట్లు, లావాదేవీలు, వివాదాలు, హాట్ లిస్టింగ్, సహాయ కేంద్రం, నోటిఫికేషన్లతో సహా వివిధ అంశాలను సౌకర్యవంతంగా నిర్వహించవచ్చు. అప్లికేషన్ ప్రాసెస్ పిక్సెల్ ప్లే క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా డిజిటల్ మోడ్‌లో ఉంటుంది. ఈ ప్రక్రియ డాక్యుమెంటేషన్, ఈ-మెయిల్లు లేదా ఫోన్ కాల్ల అవసరాన్ని తొలగిస్తుంది. ఆసక్తి ఉన్న వ్యక్తులు రెండు సాధారణ దశలను అనుసరించడం ద్వారా కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి పే జాప్ యాప్‌ను డౌన్లోడ్ చేయాలి. అనంతరం పేజాప్ హోరీమ్ పేజీలో 'పిక్సెల్ ప్లే కోసం ఇప్పుడే వర్తించు' బ్యానర్పై క్లిక్ చేసి నూతన కార్డు అప్లికేషన్‌ను సమర్పించవచ్చు.

## అక్కడ మెట్రో ప్రయాణికులకు బంపర్ ఆఫర్.. రూ.100తో రోజంతా ప్రయాణించవచ్చు!

ప్రయాణికులకు ముఖ్యమైన మార్గాల్లో మెట్రో రైలు ఒకటి. తక్కువ సమయంలోనే ఎలాంటి ట్రాఫిక్ లేకుండా ప్రయాణించవచ్చు. ఈ మెంట్రో సేవలు దేశంలోని చాలా ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చాయి. ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించేందుకు సరికొత్త ఆఫర్లతో ముందుకు వస్తున్నాయి. తాజాగా ఓ ప్రాంతంలో కేవలం వంద రూపాయలతోనే రోజంత మెట్రో రైలులో ప్రయాణించే విధంగా ఆఫర్ తీసుకువచ్చింది. చెన్నైలో అత్యంత ముఖ్యమైన రవాణా మార్గం మెట్రో రైలు సేవ ఒకటి. ఇందులో రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తున్నారు. చెన్నైలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించేందుకు మెట్రో రైలు సర్వీసును ప్రారంభించింది. చెన్నైలో ఇప్పటి వరకు రెండు మార్గాల్లో మెట్రో రైళ్లు నడుస్తున్నాయి. సెంట్రల్ రైల్వే స్టేషన్ నుండి తిరుమంగళం, కోయింబోడు, వడపళని మీదుగా అలందూర్ చేరుకోవడానికి ఒక మార్గం ఉంది. అదేవిధంగా సైదాపేట, వేయి దీపం, నందం మీదుగా మరో మార్గం ఉంది. ఈ మెట్రో రైళ్లను వినియోగించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఎక్కువ మంది ప్రజలు మెట్రోను ఉపయోగించుకునేలా మెట్రో అడ్మినిస్ట్రేషన్ వివిధ ప్రోత్సాహకాలను కూడా అందిస్తోంది. మీరు టోకెన్, ట్రావెల్ కార్డ్, మొదలైన వాటి ద్వారా టిక్కెట్లను పొందవచ్చు. ఈ స్థితిలో చెన్నై మెట్రో అడ్మినిస్ట్రేషన్ ప్రయాణికులను ఆకర్షించేందుకు సరికొత్త ఆఫర్ ప్రకటించింది. దీని ప్రకారం.. వారాంతాల్లో రూ.100 రుసుము చెల్లించి ట్రావెల్ కార్డు పొంది రోజంతా ప్రయాణించవచ్చని చెన్నై మెట్రో యంత్రాంగం ప్రకటించింది. ప్రయాణికులు శని, ఆదివారాల్లో రూ.100 చెల్లించి వారాంతపు ప్రయాణ కార్డును పొందవచ్చు. ఈ కార్డు పొందాలంటే రూ.150 చెల్లించాలి. ట్రిప్ తర్వాత మీరు కార్డును తిరిగి ఇచ్చినప్పుడు రూ.50 మీకు తిరిగి పొందవచ్చు. మీరు రోజంతా మెట్రోలో ప్రయాణించడానికి ఈ రూ.100 ట్రావెల్ కార్డ్‌ని ఉపయోగించవచ్చు. ఈ కొత్త సదుపాయం ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ పొందింది.

# వ్యాపారం

## సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా పర్సనల్ లోన్ సాధ్యమే.. ఈ టిప్స్‌తో లోన్ పొందడం మరింత సులభం



క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక శ్రేయస్సుకు కీలకమైన కొలమానం. ఇది రుణదాతలకు మీరు మీ మునుపటి లోన్‌లను ఎలా నిర్వహించారనే దాని గురించి స్పష్టమైన అంచనాను అందిస్తుంది. అలాగే భవిష్యత్ లోన్‌లను తిరిగి చెల్లించే మీ సామర్థ్యాన్ని నిర్ణయిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుంచి 850 వరకు ఉంటాయి. 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ అనుకూలమైనదిగా పరిగణిస్తారు. అయితే 400 %-% 500 మధ్య స్కోర్ తక్కువగా పరిగణిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ 600 నుంచి 700 మధ్య ఉంటే మీరు లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. కాబట్టి తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నా లోన్ పొందడానికి నిపుణులు సూచించే టిప్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. సంపాదన మీరు ప్రస్తుతం మంచి ఆదాయాన్ని కలిగి ఉంటే లేదా భవిష్యత్తులో అధిక సంపాదనకు అవకాశం ఉంటే మీరు మీ రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ఇది చూపిస్తుంది. ఇది మీ లోన్ ఆమోదం అవకాశాలను బాగా మెరుగుపరుస్తుంది. దరఖాస్తుదారులు మీ జీవిత భాగస్వామి లేదా కుటుంబ సభ్యుడు మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉంటే కలిసి రుణం కోసం దరఖాస్తు చేయడం వల్ల మీ లోన్ ఆమోదం పొందే అవకాశాలు పెరుగుతాయి. వారి బలమైన క్రెడిట్ చరిత్ర మీ తక్కువ క్రెడిట్ స్కోర్‌ను భర్తీ చేయగలదు. అధిక వడ్డీ రేట్లు కొంతమంది రుణదాతలు తక్కువ క్రెడిట్ స్కోర్‌లతో కానీ అధిక వడ్డీ రేట్లతో వ్యక్తులకు రుణాలను అందిస్తారు. మీకు తక్షణ నగదు అవసరమైతే ఇది పరిగణించవలసిన ఎంపిక. పీర్-టు-పీర్ లెండింగ్ కూడా ప్రజాదరణ పొందుతుంది. అందువల్ల లోన్ కావాలనుకునే వారు ఈ విధానంపై కూడా ఆసక్తి చూపించవచ్చు. కొలేటరల్ ఆధారిత లోన్‌లు తక్కువ క్రెడిట్ స్కోర్‌తో కూడా మీరు కొలేటరల్‌ను అందిస్తే, నిర్దిష్ట రుణదాతలు మీ వ్యక్తిగత రుణాన్ని ఆమోదించవచ్చు. ఇందులో షేర్లు, ఆస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా బంగారం వంటి ఆస్తులు ఉండవచ్చు. క్రెడిట్ స్కోర్ మెరుగు మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చడానికి సమయం పట్టినప్పటికీ మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని సరిదిద్దడంపై దృష్టి పెట్టడం ఉత్తమ దీర్ఘకాలిక పరిష్కారం. ఇప్పటికే ఉన్న అప్పులను తిరిగి చెల్లించాలి. అలాగే మీ ఖర్చు అలవాట్లను మెరుగుపర్చాలి. సకాలంలో ఈఎంఐ చెల్లింపులు చేయాలి. అలాగే యుటిలిటీ బిల్లులను సకాలంలో చెల్లించాలి. ఈ చిన్న దశలు మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని క్రమంగా పునరుద్ధరిస్తాయి. భవిష్యత్ లోన్‌లకు మిమ్మల్ని మరింత అర్హులుగా చేస్తాయి.

## కారు లోన్ తీసుకునే వారికి గుడ్ న్యూస్.. ఆ బ్యాంకుల్లో తక్కువ వడ్డీకే లోన్లు

సొంత కారు అనేది ప్రతి మధ్యతరగతి ఉద్యోగి కల. ఈ కలను నెరవేర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ తాము పొదుపు చేసుకునే సొమ్ముతో పాటు బ్యాంకు లోన్ల ద్వారా కార్లను కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో అన్ని బ్యాంకులు కార్ల లోన్లపై ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్ తక్కువ వడ్డీకి కార్ లోన్లను ఆఫర్ చేస్తున్నాయి. ఈ బ్యాంకులు 8.70 శాతం నుంచి 9.10 శాతం వరకు వడ్డీ రేట్ల వద్ద నాలుగు సంవత్సరాల కాలానికి రూ.10 లక్షల వరకు కార్ లోన్లను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు కార్ల లోన్లపై ఎంత శాతం వడ్డీకు లోన్లు ఆఫర్ చేస్తున్నాయో? ఓ సారి తెలుసుకుందాం. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు సంవత్సరాల కాలానికి రూ. 10 లక్షల కొత్త కారు రుణాల పై 8.70 శాతం వరకు వడ్డీని వసూలు చేస్తోంది. అందువల్ల ఈఎంఐ రూ.24,565 అవుతుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశపు అతి పెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్ లోన్ పై 8.75 శాతం వడ్డీని వసూలు చేస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్లతో సహా ఇతర బ్యాంకులు కూడా నాలుగేళ్ల కాలానికి 8.75 శాతం వడ్డీకి కార్ లోన్లను అందిస్తున్నాయి. ఇందులో ఈఎంఐ రూ.24,587. బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా కారు లోన్లపై 8.85 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. దీని ఈఎంఐ రూ. 24,632గా ఉంటుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ఆఫ్ బరోడా నాలుగు సంవత్సరాల కాలవ్యవధికి రూ. 10 లక్షల కొత్త కారు రుణంపై 8.90 శాతం వడ్డీ రేటును వసూలు చేస్తుంది. ఈ సందర్భంలో ఈఎంఐ రూ. 24,655 అవుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్ ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 10 లక్షల రూపాయల కొత్త కారు రుణం పై 9.10 శాతం వడ్డీని వసూలు చేస్తుంది. అందువల్ల నెలకు రూ. 24,745 ఈఎంఐ కింద చెల్లించాల్సి ఉంటుంది. యాక్సిస్ బ్యాంక్ యాక్సిస్ బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 9.30 శాతం వడ్డీ రేటుతో రూ. 10 లక్షల కారు రుణాన్ని అందిస్తోంది. కాబట్టి రూ. 24,835 అవుతుంది. హెచ్‌డీఎఫ్‌సీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నాలుగు సంవత్సరాల కాలానికి 9.40 శాతం వడ్డీ రేటుతో కార్ లోన్ అందిస్తోంది. రూ. 10 లక్షల కారు రుణంపై ఈఎంఐ రూ. 24,881 అవుతుంది.

## సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా పర్సనల్ లోన్ సాధ్యమే.. ఈ టిప్స్‌తో లోన్ పొందడం మరింత సులభం

క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక శ్రేయస్సుకు కీలకమైన కొలమానం. ఇది రుణదాతలకు మీరు మీ మునుపటి లోన్‌లను ఎలా నిర్వహించారనే దాని గురించి స్పష్టమైన అంచనాను అందిస్తుంది. అలాగే భవిష్యత్ లోన్‌లను తిరిగి చెల్లించే మీ సామర్థ్యాన్ని నిర్ణయిస్తుంది. క్రెడిట్ స్కోర్‌లు సాధారణంగా 300 నుంచి 850 వరకు ఉంటాయి. 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ అనుకూలమైనదిగా పరిగణిస్తారు. అయితే 400 %-% 500 మధ్య స్కోర్ తక్కువగా పరిగణిస్తారు. మీ క్రెడిట్ స్కోర్ 600 నుంచి 700 మధ్య ఉంటే మీరు లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. కాబట్టి తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నా లోన్ పొందడానికి నిపుణులు సూచించే టిప్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. సంపాదన మీరు ప్రస్తుతం మంచి ఆదాయాన్ని కలిగి ఉంటే లేదా భవిష్యత్తులో అధిక సంపాదనకు అవకాశం ఉంటే మీరు మీ రుణాలను తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని ఇది చూపిస్తుంది. ఇది మీ లోన్ ఆమోదం అవకాశాలను బాగా మెరుగుపరుస్తుంది. దరఖాస్తుదారులు మీ జీవిత భాగస్వామి లేదా కుటుంబ సభ్యుడు మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉంటే కలిసి రుణం కోసం దరఖాస్తు చేయడం వల్ల మీ లోన్ ఆమోదం పొందే అవకాశాలు పెరుగుతాయి. వారి బలమైన క్రెడిట్ చరిత్ర మీ తక్కువ క్రెడిట్ స్కోర్‌ను భర్తీ చేయగలదు. అధిక వడ్డీ రేట్లు కొంతమంది రుణదాతలు తక్కువ క్రెడిట్ స్కోర్‌లతో కానీ అధిక వడ్డీ రేట్లతో వ్యక్తులకు రుణాలను అందిస్తారు. మీకు తక్షణ నగదు అవసరమైతే ఇది పరిగణించవలసిన ఎంపిక. పీర్-టు-పీర్ లెండింగ్ కూడా ప్రజాదరణ పొందుతుంది. అందువల్ల లోన్ కావాలనుకునే వారు ఈ విధానంపై కూడా ఆసక్తి చూపించవచ్చు. కొలేటరల్ ఆధారిత లోన్‌లు తక్కువ క్రెడిట్ స్కోర్‌తో కూడా మీరు కొలేటరల్‌ను అందిస్తే, నిర్దిష్ట రుణదాతలు మీ వ్యక్తిగత రుణాన్ని ఆమోదించవచ్చు. ఇందులో షేర్లు, ఆస్తి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా బంగారం వంటి ఆస్తులు ఉండవచ్చు. క్రెడిట్ స్కోర్ మెరుగు మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపర్చడానికి సమయం పట్టినప్పటికీ మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని సరిదిద్దడంపై దృష్టి పెట్టడం ఉత్తమ దీర్ఘకాలిక పరిష్కారం. ఇప్పటికే ఉన్న అప్పులను తిరిగి చెల్లించాలి. అలాగే మీ ఖర్చు అలవాట్లను మెరుగుపర్చాలి. సకాలంలో ఈఎంఐ చెల్లింపులు చేయాలి. అలాగే యుటిలిటీ బిల్లులను సకాలంలో చెల్లించాలి. ఈ చిన్న దశలు మీ క్రెడిట్ ఆరోగ్యాన్ని క్రమంగా పునరుద్ధరిస్తాయి. భవిష్యత్ లోన్‌లకు మిమ్మల్ని మరింత అర్హులుగా చేస్తాయి.

# చందన

# నృత్య తపస్వి



ఆమె ప్రయాణం నాట్యం. ఆమె ప్రయత్నం నాట్యకళకు జీవం పోయడం. నాలుగేళ్ల వయసు నుంచి కూచిపూడిని జీవనాడిగా చేసుకుని., 69 ఏళ్ల వయసులోనూ కళను వీడలేదు హైదరాబాద్ వాసి మద్దాలి ఉషాగాయత్రి. సుదీర్ఘ నృత్య ప్రయాణంలో భారత్‌తోపాటు దేశ విదేశాల్లో ఎన్నో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.వందల మంది ఔత్సాహికులు కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా 200కు పైగా నృత్యాంశాలకు సోలోగా కొరియోగ్రఫీ చేశారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలికి బ్యాలే చేసి, కేంద్ర ప్రభుత్వ అవార్డులు పొందారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డును అందుకున్న డా. ఉషా గాయత్రి నృత్య ప్రయాణం తెలుసుకుంటే ఈ కళాసేవ ఒక తపస్సులా అనిపించకమానదు. “కూచిపూడి నృత్యానికి సంబంధించిన సాహిత్యం, రచనలు చాలా తక్కువగా ఉన్నాయి. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పుస్తకాలుగా తీసుకురావాలనేది నా చిరకాల స్వప్నం. దానిని నిజం చేయాలనే ప్రయత్నంలో ఉన్నాను” అని తనను తాను పరిచయం చేసుకున్న తపస్వి ఉషాగాయత్రి తన నృత్య జీవన గమ్యాన్ని ఇలా మనముందుంచారు. “నాలుగేళ్ల వయసులో ఉదయ్ శంకర్ శిష్యుడైన దయాల్ శరణ్ వద్ద నాట్యాభ్యాసం మొదలుపెట్టాను. ఇక్కడే కథక్, ఒడిస్సీ, సంగీతం కూడా నేర్చుకున్నాను. ఆ తర్వాత ప్రఖ్యాత గురువు వేదాంతం జగన్నాథ శర్మ వద్ద కూచిపూడి, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, పద్మభూషణ్ డా.వెంపటి చినసత్యం, వేదాంతం ప్రహ్లాద శర్మ వద్ద యక్షగానాలు, ప్రఖ్యాత కళాక్షేత్ర గురువు కమలారాణి వద్ద నట్టువాంగం, పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ వద్ద పదములు నేర్చుకున్నాను. 1988లో హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ. పూర్తయ్యింది. అంతేకాకుండా ‘తెలుగు సాహిత్యంలో సత్యభామ పాత్ర వృద్ధి, వికాసం, నాట్యంలో అవతరణ‘ అనే అంశం మీద పరిశోధన చేసి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పొందాను. రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయంలోని నృత్య విభాగంలోనూ పనిచేశాను. ఆ తర్వాత దాదాపు పాతిక సంవత్సరాలు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం చేశాను. నాట్యానికే అంకితం అవ్వాలనే తపనతో ఉద్యోగానికి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నాను. ‘నృత్యకిన్నెర‘ పేరుతో ఏర్పాటు చేసిన సంస్థ ఆధ్వర్యంలో వందల మందికి శిక్షణనిస్తూ వచ్చాను. ఇందులో 50 మంది శిష్యులు నృత్యంలో డిప్లొమా సర్టిఫికెట్లు పొందారు. 10 మంది చిన్నారులు భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీసీఆర్‌టీ స్కాలర్‌షిప్ పొందారు. నా శిష్యులు దేశవిదేశాల్లో స్థిరపడటమే కాకుండా నృత్యంలో పీహెచ్‌డీ, ఎం.ఏ. పట్టాలు పొంది గురువులు, నర్తకులుగా అభివృద్ధి చెందారని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. పాదం కదపని వేదిక లేదు సంగీత నాటక అకాడమీ, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, టీటీడీ, రాష్ట్ర సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో ఎన్నో వందల ప్రదర్శనలు. దేశంలోని న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోనే కాకుండా విదేశాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చాను. భారత స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో 1997లో మారిషస్‌లో ఇచ్చిన ప్రదర్శనకుగాను ఆనాటి ప్రెసిడెంట్ సత్కరించడం ఒక గొప్ప జ్ఞాపకం. ప్రదర్శనల కోసం శిష్యులతోపాటు యూకే, యూరోప్‌లలో పర్యటించాను.

ఎంతో ప్రోత్సాహం..

ఈ నృత్య ప్రయాణంలో నా జీవిత భాగస్వామి మద్దాళి రఘురామ్ ప్రోత్సాహం ఎనలేనిది. ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకున్నాను. వాటిలో .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2001లో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ అవార్డు ‘హంస పురస్కారాన్ని’, 2004లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ప్రతిభా పురస్కారం, యూరప్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ నర్తకిగా, న్యూయార్క్‌లో ఉత్తమ నాట్యగురువుగా, సిలికాన్ ఆంధ్ర అంతర్జాతీయ కూచిపూడి కన్వెన్షన్ లో ఆనాటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, మారిషస్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నృత్యరత్న బిరుదుతోపాటు, ఉత్తమ నర్తకి-నాట్యగురు అవార్డులను పొందాను. 1984లో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (న్యూ ఢిల్లీ) ఆధ్వర్యంలో ఉత్తమ కళాకారిణిగానూ, భారత్‌తో పాటు విదేశాల్లో నిర్వహించిన పలు అంతర్జాతీయ కూచిపూడి నృత్యోత్సవాలకు న్యాయనిర్ణేతగా సేవలందించాను. ఈ నెల 6న రాష్ట్రపతి చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక పురస్కారాన్ని వీల్‌చెయిర్‌లో ఉండే అందుకున్నా ను. నా శ్వాస ఉన్నంతవరకు కళాసేవలో తరించాలని, కళలో ఔత్సాహికులను నిష్ణాతులను చేయాలన్నదే నా తపన’ అంటూ ఉషాగాయత్రి తన సుదీర్ఘ నృత్య ప్రయాణాన్ని ఎంతో ఆనందంగా మన ముందు ఆవిష్కరించారు.



# విజయ విభావరి

బెంగళూరుకు చెందిన విభా హరీష్‌ది చింతల్లేని కుటుంబం. 16 ఏండ్ల వయసులో ఆమెకు పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ (పీసీఓఎస్) సమస్య ఉన్నట్టు గ్రహించారు. చాలా సామాన్యమైనదిగా కనిపించే ఈ హార్మోన్ సమస్య నిజానికి ఎంతో చిరాకు కలిగిస్తుంది. రుతుక్రమంలో మార్పుల నుంచి, సంతానలేమి వరకు ఎన్నో ఇబ్బందులకు దారితీస్తుంది. విభా తల్లి ఒక వైద్యురాలు కావడంతో, ఈ సమస్యకు శాశ్వతమైన చికిత్స ఉండదనీ.. ఆహారపు అలవాట్ల ద్వారా చాలావరకు అదుపులో ఉంచుకోవచ్చనీ గ్రహించారు. ఆ దిశగా అధ్యయనం చేస్తూ అసలు సమతుల ఆహారాన్ని తనే ఎందుకు మార్కెట్ చేయకూడదని అనుకున్నారు. అలా మొదలైందే కాస్మిక్స్. హార్మోన్ ఇన్‌బ్యాలెన్స్ నుంచి జుత్తు రాలడం వరకు చాలా సమస్యలను నియంత్రించే దిశగా పోషకాహారాన్ని అందిస్తున్నారు ఆమె. అనతి కాలంలోనే కాస్మిక్స్ వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకుంది. విభా తన వ్యాపార దక్షతతో పెట్టుబడుల రియాలిటీ షో%కా% షార్క్ ట్యాంక్ న్యాయనిర్ణేతల మనసును కూడా గెలుచుకుంది. కోటి రూపాయల పెట్టుబడిని అందుకుంది. దక్షిణాది నుంచి ముంబయికి చేరుకుని, అక్కడివారిని ఒప్పించడం కష్టమైనా అసాధ్యంగా తోచలేదు అంటారు విభా. ప్రతిభకు ప్రాంతీయ పరిమితులు ఉండవు కదా!

# సంతోషానికి ఆహారానికి లింక్



## మీరెప్పుడూ సంతోషంగా ఉండాలంటే ఈ సూపర్ ఫుడ్స్ తినండి!!

జీవితంలో ప్రతి వ్యక్తి సంతోషంగా ఉండాలని కోరుకుంటాడు. అయితే ప్రస్తుత మానవుల జీవనశైలి పని విధానం వారిని సంతోషంగా ఉండనివ్వటం లేదు. విపరీతమైన పని ఒత్తిడి వల్ల శరీరంలో సంతోషాన్ని కలిగించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. మనం సంతోషంగా ఉండడం లేదా విషాదంగా ఉండడం అనేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ల మీద ఆధారపడి ఉంటుంది. సంతోషానికి ఆహారానికి లింక్ ఉంటుంది. మనకు సంతోషాన్ని కలిగించే హార్మోన్లు కొన్ని రకాల ఆహారపదార్థాలను తిన్నప్పుడు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని చెబుతున్నారు. సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచే కొన్ని రకాల ఆహార పదార్థాలు సంతోషానికి కారణమవుతాయని, వాటిని మనం ఆహారంలో తీసుకోవడం వల్ల మనం సంతోషంగా జీవించగలుగుతాం అని చెబుతున్నారు. పితాపురంను చుట్టుముట్టిన జగన్ సైన్యం ఇక అటువంటి ఆహారాలలో ముఖ్యమైనది బచ్చలి కూర. ప్రతిరోజు మీ ఆహారంలో బచ్చలి కూరను తీసుకుంటే సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచడంలో, మిమ్మల్ని సంతోషంగా ఉంచడంలో సహాయపడే పోషకాలను కలిగి ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల కూడా ఒత్తిడి, ఆందోళన క్రమంగా తగ్గుతుంది. ఇది మన శరీరంలోని సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని గణనీయంగా పెంచుతుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే సాల్మన్ ఫిష్ కూడా మన సంతోషాన్ని పెంచే హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది మెదడు పనితీరును పెంచడంతోపాటు, మానసిక స్థితిని మెరుగుపరిచి మనం సంతోషంగా ఉండేలా చేస్తుంది.బ్లూ బెర్రీస్ తీసుకోవడం వల్ల కూడా మనసు ఉల్లాసంగా ఉంటుంది. ద్రాక్ష పండ్లను తినడం వల్ల మీరు ఒత్తిడికి గురికాకుండా ఉంటారు. ఇక అదే విధంగా అవకాడో ను మూడు బూస్టింగ్ ఫుడ్ అంటారు. విటమిన్ మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉండే అవకాడో మన శరీరంలో సంతోషకరమైన హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి సంతోషంగా ఉండాలి అనుకునేవారు ఈ ఆహారాలను తినడం అసలు మర్చిపోవద్దు.

## వివో మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో టీ3 5జీ ఫోన్‌ను గురువారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. గతేడాది ఏప్రిల్ లో ఆవిష్కరించిన వివో టీ2 5జీ ఫోన్ కొనసాగింపుగా మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ (%ఎఅజశీ ు3 5+%) ఫోన్ ను ఆవిష్కరించింది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్ సెట్, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, అమోలెడ్ డిస్ ప్లే, డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్ ఉంటాయి. రెండు ర్యామ్ స్టోరేజీ వేరియంట్లు, రెండు రంగుల్లో వివో టీ3 5జీ ఫోన్ లభిస్తుంది. ఈ నెలాఖరు నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. వివో టీ3 5జీ ఫోన్ రెండు రంగులు కాస్మిక్ బ్లూ, క్రిస్టల్ ఫ్లేక్ కలర్స్‌లో లభిస్తుంది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.19,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.21,999లకు లభిస్తుంది.

# మీలో ఈ లక్షణాలుంటే అస్సలు నిర్లక్ష్యం చేయకండి..



## వెంటనే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోండి..

వృద్ధాప్యానికి చేరువవుతున్నా కొద్ది కొందరిలో థైరాయిడ్ హార్మోన్ మోతాదుల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లెవల్స్ తగ్గడమే ఎక్కువగా జరుగుతుంది. థైరాయిడ్ లెవల్స్ తగ్గడాన్నే హైపో థైరాయిడిజమ్ అంటారు. పరీక్షలు చేయించుకోకపోతే ఈ హైపో థైరాయిడిజమ్ ఉన్నట్టు కూడా తెలియదు. లక్షణాలు స్పష్టంగా లేకపోవటం, ఇతరత్రా జబ్బుల లక్షణాల మాదిరిగా కనిపించటమే అందుకు ప్రధాన కారణం. అయితే, థైరాయిడ్ హార్మోన్ తగినంతగా లేకపోతే అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. జ్ఞాపకశక్తి, విషయ గ్రహణ సామర్థ్యం కూడా తగ్గిపోవచ్చు. అధిక బరువు, మగత, పొడి చర్మం, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని చాలావరకు వృద్ధాప్య సంబంధ మార్పులుగా భావిస్తుంటారు. కానీ వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. వృద్ధాప్యంలో వచ్చే హైపో థైరాయిడిజం లక్షణాల గురించి అవగాహన పెంచుకుని, అనుమానం వస్తే తక్షణమే పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

హైపోథైరాయిడిజం లక్షణాలు కొలెస్ట్రాల్ పెరగటం

చాలా సందర్భాల్లో వృద్ధుల్లో ఇదొక్కటే హైపో థైరాయిడిజమ్ లక్షణం కావొచ్చు. ఎందుకంటే థైరాయిడ్ హార్మోన్లు పడిపోయినప్పుడు శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దాంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి.

గుండె బలహీనం..

హైపో థైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె వైఫల్యానికి దారితీసేవే. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నిస్సత్తువ ఆవహిస్తుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుంది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీస్తుంది.

మలబద్ధకం..

థైరాయిడ్ హార్మోన్లు తగ్గితే పేగుల కదలికలు నెమ్మదిస్తాయి. దాంతో తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. జీర్ణమైన ఆహారం విసర్జితమవడం కూడా ఆలస్యంగానే జరుగుతుంది. ఫలితంగా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది.

ఒంట్లో నొప్పులు..

కొంతమందిలో ఒళ్లు నొప్పులు ఒక్కటే థైరాయిడ్ సమస్యకు సంకేతం కావొచ్చు. హైపో థైరాయిడిజమ్‌లో జీవక్రియల వేగం తగ్గుతుంది. దాంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు తలెత్తుతుంటాయి.

మానసిక సమస్యలు..

తక్కువ వయసులో థైరాయిడ్ పనితీరు తగ్గిన వారిలో డిప్రెషన్ ఉండటం ఎక్కువగా చూస్తుంటాం. ఇది వృద్ధుల్లోనూ తక్కువేమీ కాదు. హైపో థైరాయిడిజం వృద్ధాప్యంలో కుంగుబాటుకు గురిచేస్తుంది.

మతిమరుపు..

ఏదీ ఎక్కువసేపు జ్ఞాపకం ఉండకపోవడం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపోవడం లాంటివి కూడా హైపో థైరాయిడిజమ్ లక్షణాలు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయ అవగాహనలో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి.

# చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి



## డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది.


గుమ్మడికాయ చాలా గుణాలను కలిగి ఉన్న కూరగాయ, కానీ చాలా తక్కువగా ఇష్టపడతారు. మీరు కూడా గుమ్మడికాయ తినడం ఇష్టం లేకుంటే, మీరు దానిని మీ సౌందర్య చికిత్స లేదా చర్మ సంరక్షణ కోసం ఉపయోగించవచ్చు. గుమ్మడి కూర తింటే బోరింగ్ గా అనిపిస్తుందా? అయితే ఈ విధంగా మీరు దీన్ని సౌందర్య చికిత్సలో ఉపయోగించవచ్చు. గూస్ బంప్స్: నిగనిగలాడుతున్న ఎర్రటి నాగుపామును చూసారా? వైరల్ అవుతున్న వీడియో..! గుమ్మడికాయతో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోండి. గుమ్మడికాయ అందరికీ తెలిసిన కూరగాయ. అయితే, ఈ కూరగాయలను ఇష్టపడే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. గుమ్మడికాయ కూర చేసేటప్పుడు ప్రజలు తరచుగా దాని గింజలను పారేస్తారు, బహుశా గుమ్మడి గింజలు అనేక సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని వారికి తెలియకపోవచ్చు. అవును, మీరు సరిగ్గా చదువుతున్నారు. బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో గుమ్మడి గింజలు ఎలా ప్రభావవంతంగా ఉంటాయో తెలుసుకుందాం. గుమ్మడికాయ ఫేస్ మాస్క్ మీరు గుమ్మడికాయ పురీకి కొన్ని చుక్కల తేనె మరియు పాలు జోడించడం ద్వారా ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు, ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయలో ఎంజైమ్‌లు మరియు ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మాన్ని మెల్లగా ఎక్స్‌ఫోలియేట్ చేసి మెరుస్తూ ఉంటాయి. ఈ మాస్క్ వేసుకునే ముందు, ముఖాన్ని శుభ్రం చేసి 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. గుమ్మడికాయ బాడీ స్క్రబ్ గుమ్మడికాయను ఉపయోగించే మరొక మార్గం ఏమిటంటే, గుమ్మడికాయ పురీని బ్రౌన్ షుగర్ మరియు ఆలివ్ ఆయిల్‌తో కలిపి బాడీ స్క్రబ్‌గా ఉపయోగించడం. బ్రౌన్ షుగర్ మరియు గుమ్మడికాయ కలిసి వాటి సహజ ఎంజైమ్‌లతో చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని లోతుగా తేమ చేస్తుంది, మృదువుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. గుమ్మడికాయ గుజ్జులో కొన్ని చుక్కల విచ్ హాజెల్ మరియు లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్‌లను జోడించడం ద్వారా ప్రారంభించండి. గుమ్మడికాయలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి, అయితే మంత్రగత్తె హాజెల్ సహజ ఆస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది, రంధ్రాలను బిగించి, చర్మంలో నూనె ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. క్రీమీ హెయిర్ ట్రీట్‌మెంట్ చేయడానికి, గుమ్మడికాయ పురీని పెరుగు మరియు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెతో కలిపి అప్లై చేయండి. గుమ్మడికాయలో విటమిన్ ఎ మరియు సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. పెరుగు ప్రోటీన్ మరియు తేమను జోడిస్తుంది, అయితే కొబ్బరి నూనె దెబ్బతిన్న జుట్టును కండిషన్ మరియు రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. తడి జుట్టుకు మాస్క్‌ని అప్లై చేసి, 30 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై షాంపూ చేసి, మృదువుగా, మెరిసే జుట్టు కోసం మామూలుగా కండిషన్ చేయండి. గుమ్మడికాయ పెదవి స్క్రబ్ గుమ్మడికాయతో చేసిన లిప్ స్క్రబ్ సహాయంతో, పొడి మరియు పగిలిన పెదాలను వదిలించుకోవచ్చు. తీపి మరియు స్పైసి ఎక్స్‌ఫోలియేటింగ్ చికిత్స కోసం గుమ్మడికాయ పురీని గ్రాన్యులేటెడ్ చక్కెర మరియు కొద్దిగా దాల్చిన చెక్కతో కలపండి. స్క్రబ్‌ని మీ పెదవులపై వృత్తాకార కదలికలో నెమ్మదిగా మసాజ్ చేయండి, తద్వారా మృత చర్మ కణాలు తొలగిపోయి లోపల మృదువైన చర్మం కనిపిస్తుంది. గోరువెచ్చని నీటితో స్క్రబ్‌ను కడగాలి, ఆపై అదనపు తేమ మరియు రక్షణ కోసం లిప్ బామ్‌ను వర్తించండి.

# బ్రేక్‌ఫాస్ట్‌లో మొలకెత్తిన పెసర్లు తింటే

# ఈ వ్యాధులన్నీ పరార్..!



పెసర పప్పుల్లో మన శరీరానికి అవసరమైన అమైనో ఆమ్లాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు వీటిలో ప్రోటీయోలైటిక్ ఎంజైమ్స్ కూడా ఉంటాయి. అలసటను పోగొట్టేందుకు, హాయిగా నిద్రపోయేందుకు పెసరపప్పు ఎంతగానో సహాయపడుతుంది. వీటితో పాటుగా మొలకెత్తిన పెసరపప్పును కూడా తినొచ్చు. ఉదయం బ్రేక్



ఫాస్ట్ లో మొలకెత్తిన పెసర్లను తినటం వల్ల ఆరోగ్యం బేషుగ్గా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన పెసర్లలో యాంటీ ఆక్సిడెంట్లు, క్లోరోఫిల్, విటమిన్-సి లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. మొలకెత్తిన పెసర్లను బ్రేక్‌ఫాస్ట్‌లో తినటం వల్ల మన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాదు ఇది మన శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే, జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. మొలకెత్తిన పెసర్లలో ఐరన్ కూడా మెండుగా ఉంటుంది. శరీరంలో హిమోగ్లోబిన్ పరిమాణం పెరుగుతుంది. దీంతో రక్తహీనత సమస్య పోతుంది. మొలకెత్తిన పెసర్లలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. ఇది మన జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఎసిడిటీ, కడుపు నొప్పి, పుల్లని త్రేన్పులు వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇది జీవక్రియను కూడా పెంచుతుంది. అంతేకాదు, చర్మానికి కూడా మేలు చేస్తుంది. మొలకెత్తిన పెసర్లతో రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. రక్తం గడ్డకట్టే సమస్య తొలగిపోతుందని నిపుణులు చెబుతున్నారు. మొలకెత్తిన పెసర్లు చర్మ సంరక్షణలో కూడా మేలు చేస్తాయి. ప్రతి రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో మొలకెత్తిన పెసర్లను తింటే మన చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మొలకెత్తిన పెసర్లను తినటం వల్ల వృద్ధాప్య ఛాయల్ని దూరం చేస్తుంది. మన చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. మొలకెత్తిన పెసరలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది మన కళ్లకు మేలు చేస్తుంది. దీన్ని మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే కంటిచూపు పెరుగుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మొలకెత్తిన పెసర్లు చాలా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేయగల సామర్థ్యం వీటికి ఉంది. ప్రతిరోజు గుప్పెడు తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. మొలకెత్తిన పెసర్లను తింటే సంతానోత్పత్తికి ఉపయోగపడుతుంది. శరీర లోపలి భాగాలను శక్తివంతం చేస్తుంది. మొలకెత్తిన పెసర్లు గర్భిణీలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అధిక బరువుతో ఇబ్బంది పడేవారికి మొలకెత్తిన పెసర్లు బరువు తగ్గడానికి తోడ్పడుతాయి. శరీరంలో కొవ్వు పెరగకుండా చేస్తుంది.

## మీకు డయాబెటిస్ ఉందా..?

### రోజుకు రెండుసార్లు ఇలాంటి టీ తాగండి చాలు..!



పాలు, చక్కెర కలిపి తయారు చేసిన టీ తాగటం మానేస్తే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్న మాట. కానీ, డయాబెటిక్ పేషెంట్లు టీ ఎలా తాగాలో ప్రత్యేకించి చెబుతున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ డైట్ విషయంలో ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. షుగర్ లెవల్స్ మెయింటెయిన్ చేయడం తప్పనిసరి అంటున్నారు. షుగర్ బాధితులు దూరంగా ఉండాల్సిన ఆహారాల్లో టీ కూడా ఒకటి. ఇందులో పాలు, పంచదార ఉన్నందున దీనిని నివారించడం మంచిదని చెబుతున్నారు.. కానీ, డయాబెటిక్ పేషెంట్లు ఎలాంటి టీ తాగితే మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. 1. గ్రీన్ టీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు అత్యంత ఆరోగ్యకరమైన టీలలో గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీలోనిపాలీఫెనాల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతే కాదు, గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. 2.దాల్చిన చెక్క టీ దాల్చిన చెక్క టీ మధుమేహాన్ని నియంత్రించడంలో ఉత్తమమైనది. దాల్చినచెక్క రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క టీ చేయడానికి, ఒక కప్పు నీటిలో దాల్చిన చెక్క చిన్న ముక్క వేసి కాసేపు మరగనివ్వాలి. ఆ తర్వాత టీకి బదులుగా తాగేయాలి. 3. మెంతి టీ డయాబెటిక్ బాధితులకు మెంతి టీ మరొక గొప్ప ఎంపిక. మెంతులలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర శోషణను తగ్గిస్తుంది. మెంతి టీ చేయడానికి, ఒక కప్పు వేడి నీటిలో ఒక చెంచా మెంతులు వేసి 10 నిమిషాలు అలాగే పక్కన పెట్టి తాగేయండి. రుచి కోసం కావాలంటే మీరు నిమ్మరసం కూడా యాడ్ చేసుకోవచ్చు. 4. వాముతో తయారు చేసిన టీ వాము జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వాము టీ తయారు చేయడానికి ఒక గ్లాస్ నీటిలో పావు చెంచా వాము వేసి 5 నిమిషాలు మరిగించండి. కాస్త ఆ తర్వాత వడకట్టి తాగాలి. 5. తులసి టీ తులసి టీలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. తులసి ఆకులు హైపోగ్లైసీమిక్ ప్రభావాలను కలిగి ఉన్నాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. దీని కోసం, ఒక కప్పు వేడి నీటిలో కొన్ని తులసి ఆకులను వేసి 5 నిమిషాలు మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత రుచి కోసం కొంచెం తేనె కలుపుకుని తాగేయొచ్చు. చివరగా, మధుమేహులు ఇలాంటి టీ తాగుతున్నప్పుడు దానికి చక్కెర, లేదా తేనె కలుపుకోవడం మంచిదికాదు. రుచి కోసం కావాలంటే మీరు దాల్చినచెక్క పొడి లేదా ఏలకుల పొడి వేసుకుని తాగొచ్చు. మరీ ముఖ్యంగా ఇలాంటి ఇంటి చిట్కాలు, ఆయుర్వేద మందులు వాడే ముందు..మీరు మీ వైద్యుడిని సంప్రదించండి. దీనితో పాటు, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, వైద్యుల సలహాలను అనుసరించడం చాలా ముఖ్యం.

### గుండె సమస్యలకు దానిమ్మ రసం దివ్యౌషధం..

## రోజుకి గ్లాసుడు తాగితే చాలు!



ఫైబర్, విటమిన్లు, ఖనిజాలతో నిండిన దానిమ్మ పండు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున్న శరీర కణాలను రక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇది దీర్ఘకాలిక మంటను తగ్గించడంలో, టైప్-2 మధుమేహం వంటి వ్యాధులను నివారించడంలో కూడా ప్రభావవంతంగా పనిచేస్తుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వ్యతిరేకంగా ప్రతిఘటించే సామర్థ్యం దానిమ్మపండులోని కొన్ని భాగాల్లో ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దానిమ్మపండులో పాలీఫెనోలిక్ అనే ప్రయోజనకరమైన సమ్మేళనం ఉంటుంది. ఈ పండు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దానిమ్మ రసం తాగితే ఛాతీ నొప్పి తీవ్రత తగ్గుతుందని నిపుణులు అంటున్నారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా దానిమ్మ రసం నివారిస్తుంది. అందుకే ఈ జ్యూస్‌ని రెగ్యులర్‌గా తాగితే కిడ్నీలు బాగుంటాయని నిపుణులు సూచిస్తుంటారు. దానిమ్మ రసం నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. నోటిలోని బ్యాక్టీరియాను తగ్గించడం ద్వారా దంత క్షయాన్ని నివారిస్తుంది. క్రమం తప్పకుండా దానిమ్మ రసాన్ని తింటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. దానితో పాటు ప్రేగులలో ఉండే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా సంఖ్య కూడా పెరుగుతుంది. ఫలితంగా గ్యాస్-గుండె మంట సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మలో ఉండే ఎల్లాగిటానిన్ అనే యాంటీఆక్సిడెంట్ అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధులను నివారించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తుంది.



## ఇలాంటి ఛాతీ నొప్పిని నమ్మితే డేంజర్..!

### అది ప్రాణాంతక గుండె జబ్బులకు సంకేతం కావొచ్చు..!



హార్ట్ ఎటాక్, గుండెపోటు ప్రస్తుతం ఇలాంటి ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. కానీ, మన శరీరంలో ఈ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన కొన్ని సంకేతాలు ముందుగానే కనిపిస్తాయని, వాటిని మనం పెద్దగా పట్టించుకోకపోవటం వల్లే గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కానీ, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలకు ముందు కనిపించే లక్షణాలు, సంకేతాలలో ఛాతీ నొప్పి ఒకటి. అయితే, మనలో చాలా మందికి ఛాతీ నొప్పి అనిపిస్తుంది.. కానీ, కొన్ని రకాల చాతీ నొప్పి ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఇలాంటి చాతి నొప్పి కొన్నిసార్లు అకస్మాత్తుగా చాలా తీవ్రంగా మారుతుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. అలాగే, కొన్నిసార్లు ఇది తక్కువ వ్యవధిలో జరుగుతుంది. తేలికపాటిగా వచ్చిపోతుంది.. నొప్పితో పాటు, కొందరికీ ఛాతీలో మంటగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఛాతీ నొప్పి గుండె జబ్బులకు సంకేతం కావచ్చు.. దానిని విస్మరిస్తే అది ప్రాణాలకే ప్రమాదం అవుతుంది. ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె జబ్బుల విషయంలో శరీరంలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా సమయానికి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు.. అందులో భరించలేనంతగా వచ్చే ఛాతీ నొప్పి చిన్నదే. దీంతో పెద్దగా ముప్పు ఏమీ ఉండదు. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మెడ, దవడకు, తరువాత వెనుకకు లేదా కిందకి, ఒకటి లేదా రెండు చేతులకు వ్యాపిస్తుంది. మీరు ఈ రకమైన నొప్పిని అనుభవిస్తున్నట్లయితే, దానిని అస్సలు విస్మరించకూడదని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ నొప్పి గుండె సంబంధిత సమస్యలకు ప్రత్యక్ష కారణం కావచ్చునని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో, వివిధ రకాల ఛాతీ నొప్పి, దానితో సంబంధం ఉన్న వ్యాధుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. గుండె సంబంధిత ఛాతీ నొప్పి.. నిపుణుల ప్రకారం.. ఛాతీ నొప్పి సాధారణంగా గుండె జబ్బులతో ముడిపడి ఉంటుంది. అయితే గుండె జబ్బులు ఉన్న చాలా మంది వ్యక్తులు తేలికపాటి అసౌకర్యాన్ని అనుభవిస్తుంటారు. వారు వాస్తవానికి నొప్పిని వర్ణించలేరు. అటువంటి పరిస్థితిలో గుండెపోటు లేదా ఏదైనా ఇతర గుండె సమస్య కారణంగా ఛాతీ అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రింది లక్షణాలు ఉంటే విస్మరించకండి.. వికారం లేదా వాంతులు చల్లని చెమట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది మైకము లేదా బలహీనత ఛాతీలో ఒత్తిడి, భారం, దహనం లేదా బిగుతు వెన్ను, మెడ, దవడ, భుజాలు, ఒకటి లేదా రెండు చేతులను నలిపివేస్తున్నట్టుగా, కత్తితో పొడిచేస్తున్నట్టుగా నొప్పి నొప్పి కొన్ని నిమిషాల కంటే ఎక్కువ ఉంటుంది. చర్యతో మరింత తీవ్రమవుతుంది, కొంతకాలం తర్వాత వెళ్లి తిరిగి వస్తుంది. ఇతర రకాల ఛాతీ నొప్పి.. ఛాతీలో నొప్పి గుండెకు సంబంధించినదా లేక మరేదైనా కారణమా అని చెప్పడం కష్టం. అటువంటి పరిస్థితిలో మీరు దానిని గుర్తించడం ద్వారా నొప్పిని గుర్తించవచ్చు. సాధారణంగా, మీరు ఈ క్రింది లక్షణాలను అనుభవిస్తే గుండె సమస్య కారణంగా ఛాతీ నొప్పి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. మింగడానికి ఇబ్బందిగా ఉంటుంది. నొప్పి ఎక్కువ సమయం ఉంటుంది. మీరు మీ శరీర స్థితిని మార్చినప్పుడు తగ్గిపోవటం గానీ, లేదంటే మరింత తీవ్రంగా గానీ, మారుతుంది. పుల్లని రుచి లేదా ఆహారం నోటిలోకి తిరిగి రావడం గుండెల్లో మంట క్లాసిక్ లక్షణాలు రొమ్ము ఎముక వెనుక బాధాకరమైన, మండే అనుభూతి కలుగుతుంది. గుండె లేదా కడుపు సమస్యల వల్ల సంభవించవచ్చు.

## మాంసాహారం ఎక్కువగా తినేవారిలో ఈ క్యాన్సర్ ముప్పు ఎక్కువ!

మాంసం తినేవారికి కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సవాలు, వైద్య పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ జీర్ణవ్యవస్థలోని ప్రధాన అవయవాలను ప్రభావితం చేస్తుంది. ఇది పోషకాలను గ్రహించడంలో, కడుపు నుండి వ్యర్థాలను తొలగించడంలో జోక్యం చేసుకుంటుంది. కొన్ని ప్రమాద కారకాలు ఈ క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటాయి. మాంసాహారం ఎక్కువగా తినడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ కూడా వస్తుంది. తగినంత వ్యాయామం చేయకపోవడం, స్థూలకాయంగా ఉండటం, ఆల్కహాల్ లేదా పొగాకు తాగడం, పండ్లు, కూరగాయలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం, ఫైబర్, కొవ్వు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటివి పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా రెడ్ మీట్ లేదా ప్రాసెస్ చేసిన మాంసాన్ని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మాంసాలను అధిక ఉష్ణోగ్రతల వద్ద వండినప్పుడు, అవి క్యాన్సర్ కారక రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలు: మలబద్ధకం, విరేచనాలు, మలంలో రక్తం, మలవిసర్జన సమయంలో కడుపునొప్పి, రక్తహీనత, అలసట, బరువు తగ్గడం వంటివి పట్టించుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా, వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు.



## పుచ్చగింజల్ని వృద్ధాగా పారేస్తున్నారా? ఈ విషయం తెలిస్తే భద్రంగా దాచేస్తారు..

వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. రుచితోపాటు వేసవి తాపాన్ని నివారించడంలో పుచ్చకాయలు ఉపయోగపడతాయి. అయితే పుచ్చ కాయ విత్తనాలు వృద్ధాగా పారేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే పుచ్చకాయ మాదిరిగానే దాని గింజల్లో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పుచ్చకాయ గింజలను బయటకు తీసి నీటితో బాగా శుభ్రం చేయాలి. తర్వాత వీటిని పొట్టు తీసి ఎండలో బాగా ఆరబెట్టాలి. ఒలిచిన పుచ్చకాయ గింజలు కూడా మార్కెట్‌లో దొరుకుతాయి. జర్నల్ ఆఫ్ ఫార్మాకోగ్నోసి అండ్ ఫైటోకెమిస్ట్రీలో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. పుచ్చకాయ విత్తనాలను (క్షయవ్యాధి) చికిత్సలో ఉపయోగిస్తారు. ఊపిరితిత్తులలో బ్యాక్టీరియా చేరడం వల్ల దగ్గు సంభవిస్తుంది. మీకు కూడా దగ్గు ఉంటే ఈ గింజలు తీసుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా పుచ్చ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. పుచ్చకాయ గింజలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కిడ్నీలలో ఏర్పడే రాళ్లను నియంత్రిస్తుంది. మూత్రపిండాలపై ఒత్తిడిని నివారిస్తుంది. పుచ్చకాయ గింజల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నరాల, కండరాల సంకోచంలో సహాయపడుతుంది. ఈ పండు గింజలు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడతాయి.



## ఎట్టకేలకు ఎమర్జెన్సీ విడుదల ఖరారు

బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ మేరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌ను తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాది జనవరి 17న 'ఎమర్జెన్సీ' చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని కంగనా రనౌత్ స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. 'భారత దేశంలో శక్తిమంతమైన మహిళ చరిత్ర, దేశ విధిని మార్చిన క్షణాలు వచ్చే ఏడాది జనవరి 17న మీ ముందుకు రాబోతున్నాయి' అంటూ పేర్కొన్నారు.




## ఆ సీక్వేల్‌కు నేను సూట్ కాదనిపించింది : నయనతార

నయనతార నటించిన 'ముక్తిఅమ్మన్' ఎంతటి విజయం సాధించిందో తెలిసిందే! దర్శకుడిగా ఆర్జే బాలాజీకు మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడీ సినిమాకు సీక్వెల్‌గా 'ముక్తి అమ్మన్ 2' సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే. సి.సుందర్ దర్శకుడు. అయితే ఈ సీక్వెల్‌కు ఆర్జే బాలాజీ దూరంగా ఉన్నారు. దీనిపై బాలాజీ స్పందించారు. సీక్వెల్‌పై తనకు ఏమాత్రం ఆసక్తి లేదని అన్నారు. "ముక్తి అమ్మన్' కథ నేనే రాశాను. నయనతారను కథానాయికగా తెరకెక్కించగా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సీక్వెల్ తెరకెక్కించడంపై నాకు పెద్దగా ఆసక్తి లేదు. కాకపోతే నయన్ దగ్గర ఒక ఐడియా ఉంది. దానికి నేను సెట్ కాననిపించింది. ఈ క్రమంలోనే ఆమె వేరే దర్శకుడితో వర్క్ చేస్తున్నారు. అంతేకానీ క్రియేటివ్ విషయంలో మా మధ్య ఎలాంటి విభేధాలు లేవు. నన్ను ఈ పరిశ్రమకు పరిచయం చేసింది సుందర్. ఇప్పుడు ఆయన నా సినిమా సీక్వెల్ కోసం వర్క్ చేస్తున్నారు. అందుకు ఆనందంగా ఉంది. ఏం జరిగినా అది అంతా నా మంచికే అనుకుంటున్నా. సూర్య చిత్రానికి దర్శకత్వం వహించే అవకాశం వచ్చింది. ఇది నా అదృష్టం" అని అన్నారు. నయన్-ధనుష్ వివాదంపై స్పందించమని ఓ రిపోర్టర్ కోరగా "ఆ వివాదాన్ని నెటిజన్లు వినోదంగా చూస్తున్నారు. నయనతార చేసిన వ్యాఖ్యలపై ధనుష్ ఏమీ స్పందించలేదు. అలాంటప్పుడు నేను ఎలా కామెంట్ చేస్తాను. అది పూర్తిగా వాళ్ల వ్యక్తిగత విషయం. కాబట్టి వాళ్లనే పరిష్కరించుకోనిద్దాం" అని బదులిచ్చారు. ఆర్జే బాలాజీ కోలీవుడ్‌లో తెరకెక్కిన ఎన్నో చిత్రాల్లో హాస్య నటుడిగా కనిపించారు. 'స్పైడర్'తో తెలుగువారికి చేరువయ్యారు. 'ముక్తి అమ్మన్'తో మెగా ఫోన్ పట్టారు. తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా హిట్ అందుకున్నారు. ఈ చిత్రం తెలుగులో 'అమ్మోరు తల్లి'గా విడుదలైంది. ఆ తర్వాత 'వీట్ల విశేషం' అంటూ సత్యరాజ్‌తో ఓ మూవీ తీసి విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం ఆయన సూర్య 45 కోసం వర్క్ చేస్తున్నారు. త్వరలో చిత్రీకరణ మొదలవుతుంది.

## షారుఖ్ ఖాన్ తరువాత ఆ రికార్డు అల్లు అర్జున్‌దే



అభిమానుల ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అదివారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. అయితే ఈ సినిమా ట్రైలర్ ఈవెంట్‌కు సంబంధించి ఉత్తరాదిలో అరుదైన రికార్డును ఖాతాలో వేసుకున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమా ట్రైలర్ వేడుకను బిహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ వేడుకతో అరుదైన రికార్డును నమోదు చేశాడు అల్లు అర్జున్. ఇప్పటివరకు ఉత్తరాదిలో ఏ నటుడికి రాని విధంగా.. ఒక హీరో సినిమా వేడుకకు 2 లక్షల మందికి పైగా హాజరు అయినట్లు తెలుస్తుంది. ఇంతకుముందు ఈ రికార్డు షారుఖ్ ఖాన్ పేరిటా నమోదు అయ్యింది. 2011లో షారుఖ్ నటించిన డాన్ 2 సినిమాకి పాట్నాలో ఇదే రేంజ్‌లో అభిమానులు రాగా.. ఇప్పుడు మళ్లీ అదే రేంజ్‌లో కనిపించడంతో ఇండియాకి కొత్త సూపర్ స్టార్ వచ్చాడని.. షారుఖ్ తర్వాత ఆ రేంజ్ ఉన్న హీరో అల్లు అర్జున్ మాత్రమేనని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు ముంబై పుష్ప 2 ప్రమోషన్స్‌లో భాగంగా షారుఖ్ ఖాన్ చీఫ్ గెస్ట్‌గా హాజరు కాబోతున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే.. ముంబై మొత్తం అట్టుడికి పోతుందని టాక్.



## రెహమాన్‌కు ఇచ్చిన మాట కోసం...

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం అయ్యప్ప దీక్షలో ఉన్నారు. సోమవారం కడపలో జరగనున్న 80వ జాతీయ ముషాయిరా గజల్ ఈవెంట్‌కు అతిథిగా హాజరు కావాలంటూ ఆయనకు ఆహ్వానం అందింది. సంబంధిత నిర్వాహకులు రామ్‌చరణ్‌ను కలిసి ఆహ్వానించారు. గత ఏడాది ఇదే ఈవెంట్‌కు సంగీత దర్శకుడు ఎ.ఆర్ రెహమాన్ హాజరయ్యారు. ఆయన సూచనతో నిర్వాహకులు రామ్‌చరణ్‌ను అతిథిగా ఆహ్వానించారు. అయ్యప్ప దీక్షలో ఉన్నప్పటికీ రెహమాన్ సూచించడంతో చరణ్ సోమవారం రాత్రి 8 గంటలకు జరగబోయే ఈ వేడుకలో పాల్గొనబోతున్నారు. ప్రస్తుతం రామ్‌చరణ్ శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ చిత్రంలో నటిస్తున్నారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాల్లో ఉంది. సంక్రాంతి కానుకగా జనవరి 10న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ వినూత్నంగా ప్లాన్ చేశారు. ఇటీవల లక్నోలో ఓ ఈవెంట్ నిర్వహించారు. తదుపరి వరుసగా దేశంలోని ముఖ్య నగరాల్లో ఈవెంట్స్ చేయబోతున్నారు. కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సముద్రఖని, అంజలి, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## మహాదేవ్ శాస్త్రీగా మోహన్‌బాబు

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే సినిమాలోని పలు పాత్రలను పరిచయం చేసిన డైరెక్టర్ తాజాగా మోహన్ బాబు లుక్ షేర్ చేశాడు. ఇందులో మహదేవ్ శాస్త్రిగా కనిపించనున్నట్టు తెలియజేస్తూ ప్రీ లుక్ విడుదల చేశారు. ఫుల్ లుక్‌ను నవంబర్ 22న లాంచ్ చేయనున్నట్టు తెలియజేశారు. ఇందులో మోహన్ బాబు పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతున్నట్టు ప్రీ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇక కన్నప్ప నుంచి తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక-గిలక పాత్రలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయగా.. స్టిల్స్ ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించబోతున్నాడు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీకి పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



## కీరవాణి ఇంట్లో పెళ్లి సందడి

ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి ఇంట్లో పెళ్లి సందడి నెలకొంది. ఆయన చిన్న కుమారుడు శ్రీ సింహా త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటి ని వివాహం చేసుకోబోతున్నాడు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి ప్రీ వెడ్డింగ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ గోల్కొండ రిసార్ట్స్‌లో జరిగిన ఈ సెలబ్రేషన్స్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. దర్శకుడు, కీరవాణి సోదరుడు ఎస్ఎస్ రాజమౌళి ఫ్యామిలీతోపాటు స్టార్ హీరో మహేశ్ బాబు, సితార, నరేశ్, పవిత్రా లోకేశ్ తదితరులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ ప్రీవెడ్డింగ్ వేడుకలకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. కాగా, శ్రీ సింహా ఇటీవలే 'మత్తు వదలరా 2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ మూవీ 'మత్తు వదలరా'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రానికి రితేశ్ రానా దర్శకత్వం వహించాడు. జాతి రత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. క్రైమ్ కామెడీగా సెప్టెంబర్ 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com